www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 1 జులై 2023
12 పేజీలు

ఏలూరు
పశ్చిమ గోదావరి

12లో..

సిఎం జగన్ దృష్టికి పాలకొల్లు రైల్వేగేటు సమస్య

మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలి : కలెక్టర్

4లో..

పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విద్యుత్ భారాలపై..
భగ్గుమన్న వామపక్షాలు
సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వామపక్షాల నేతలు హెచ్చరించారు. శుక్రవారం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో సిపిఎం, సిపిఐ, ఫార్వర్డ్ బ్లాక్, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఛార్జీలు తక్షణం తగ్గించాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ అక్కడి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

4లో..

భీమవరంలో ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాలు

ఏలూరులో నిరసిస్తున్న వామపక్షాల నేతలు

జంగారెడ్డిగూడెంలో పాదయాత్ర

కలిసికట్టుగా ఉందాం.. ప్రభుత్వాల మెడలు వంచుదాం

11వ రోజు బుట్టాయగూడెం నుంచి సాగిన 'పోలవరం పోరుకేక'

పూర్తి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, టిడిపి, జనసేన

తరలొచ్చిన సిఐటియు అగ్ర నాయకులు

హారతులిచ్చి స్వాగతం పలికిన పలు గ్రామాల ప్రజలు

3లో..

మార్పు కోసం జనసేన పోరు

యువజన శ్రామిక రైతు పేరుతో మోసగించిన వైసిపి ప్రభుత్వం

ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు

అధికారంలోకొస్తే తుందుర్రు ఫుడ్‌పార్క్ కేసులు ఎత్తేస్తాం

భీమవరం సభలో పవన్ కళ్యాణ్

10లో..

ఉద్యోగ శ్రీ - EHS స్కీమ్
నగదు రహిత దంతవైద్య చికిత్సలు
years of excellence
స్టార్ డెంటల్ ఎక్స్‌పర్ట్స్
Subbammadevi School Road, RR Peta, ELURU.
Contact: 9248709111, 6304603334.

అన్నపూర్ణ పిల్లల హాస్పిటల్
కరూర్ వైశ్యా బాంకు పైన, ఫస్ట్ ఫ్లోర్ శ్రీరాంపేట, పాలకొల్లు
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో
☎ 08814-227766
✆ 79954 34626, 79012 27766
టీకాలు తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు
★ తల్లిపాలు టీకాలు వేసిన వెంటనే ఇవ్వవచ్చు.
★ జలుబు, దగ్గు, విరోచనాలు సమయం నందు టీకాలు మానవలసిన అవసరం లేదు.
★ ఇంతకు ముందు వేసిన టీకాలు వల్ల ఏమైనా రియాక్షన్ వచ్చి ఉంటే ముందుగా డాక్టర్‌కి చెప్పవలెను.
★ డి.పి.టి. వ్యాక్సిన్ వేయించిన తర్వాత రెండు రోజుల వరకు జ్వరం, వాపు నొప్పి ఉండవచ్చు.
FACILITIES
★ NICU
★ Infant Radiant Warmers
★ LED Phototherapy Units
★ Syringe Pumps
★ Pulse Oximeters
★ Multipara Monitors
★ Vaccination
★ Nebulization
Dr. R.Santhosh Kumar, M.D
Consultant Paediatrician,
Regd. No.61092
Dr. R.Praveen Kumar
M.B.B.S,
Regd. No.94692

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

నిత్యం ప్రజల కొరకు, ప్రజాశ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులకు, మండల వైద్య అధికారులకు, పి.హెచ్.సి. సిబ్బందికి ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు

గ్రంధి పద్మావతి M.P.H.A. Grade-3 కాళ్ళ సచివాలయం-1	యాళ్ళ మేరి సుస్మిత M.P.H.A. Grade-3 కాళ్ళ సచివాలయం-2	కర్రి ఫిభి సరోజిని M.P.H.A. Grade-3 దొడ్డనపూడి సచివాలయం-1
పోలిపిరెడ్డి నాగశ్రీదుర్గ M.P.H.A. Grade-3 దొడ్డనపూడి సచివాలయం-2	మద్దా సుజాత M.P.H.A. Grade-3 కాళ్ళకూరు సచివాలయం	మింధ కృష్ణకుమారి M.P.H.A. Grade-3 కోలనపల్లి సచివాలయం
బి.మేరిగోల్డ్ M.P.H.A. ఏలూరుపాడు సచివాలయం-1	గండికోట లోకేశ్వరి M.P.H.A. Grade-3 ఏలూరుపాడు సచివాలయం-2	తుంపాల పద్మ M.P.H.A. Grade-3 ప్రాతళ్ళమెరక సచివాలయం
కొట్టేడి ఆదిలక్ష్మి M.P.H.A. Grade-3 కలవపూడి సచివాలయం	పస్తుల దుర్గా దేవి M.P.H.A. Grade-3 ఎస్.సి.బోస్ కాలనీ సచివాలయం	భలే రాజకుమారి M.P.H.A. Grade-3 పెదఅమిరం సచివాలయం-1
పీతాని మహాలక్ష్మి M.P.H.A. Grade-3 పెదఅమిరం సచివాలయం-2	కె.ధనలక్ష్మి M.P.H.A. Grade-3 కోపల్లె సచివాలయం	జి.మరియమ్మ M.P.H.A. Grade-3 వేంపాడు సచివాలయం
సరెళ్ళ అన్నారాజ్యం M.P.H.A. Grade-3 జక్కరం సచివాలయం	డొల్ల రత్నకుమారి M.P.H.A. Grade-3 బొండాడపేట సచివాలయం	దాసరి జయశ్రీ M.P.H.A. Grade-3 బొండాడ సచివాలయం
పెరుమళ్ళ మేరి M.P.H.A. Grade-3 సీసలి సచివాలయం	కొప్పిశెట్టి లావణ్య M.P.H.A. Grade-3 ఎల్.ఎన్.పురం సచివాలయం	ఎం.స్వాతి M.P.H.A. Grade-3 జువ్వలపాలెం సచివాలయం

అందని పరిహారం.. సర్వేల పేరుతో జాప్యం

ముంపు మండలాలపై ఎందుకీ వివక్ష

ప్రజాశక్తి - కుక్కునూరు

'పోలవరం ప్రాజెక్టు కోసం తరతరాలుగా ఉన్న కన్న తల్లి లాంటి ఊరును, పంట భూములను వదిలి వెళు న్నా పాలకులకు మామీద కనికరం కలగడం లేదు.' ఇదీ మండలంలో పోలవరం పోరుకేక బృందం వద్ద నిర్వాసితులు చెప్పుకున్న గోడు. గోదావరి వరదలకు ఇల్లు మునగటంతో సామాన్లన్నీ వదిలి కట్టుబట్టలతో చెట్టుకొకరు పుట్టకొకరుగా పిల్లలు, వద్ధులు, మహిళలతో గుట్టలపై తలదాచుకోవాల్సి వస్తోందని భోరుమన్నారు. గత ఏడేళ్లుగా అదిగో పరిహారం.. ఇదిగో పునరావాసం అంటూ సర్వేల పేరుతో కాలం గడుపుతూ తమను నిలువునా ముంచుతున్నారని లబోదిబోమన్నారు.

మండలంలో 15 పంచాయతీలుండగా గతేడాది వచ్చిన గోదావరి వరదలకు 13 పంచాయతీల్లో 80 గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయి. వరద బాధితులకు కుటుంబానికి రెండు వేల రూపాయల నగదు, అర కేజీ ఉల్లిపాయలు, అర కేజీ మంచినూనె ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. వరదలు వచ్చి ఏడాది గడిచినా నేటికీ ఇంటి నష్ట పరిహారం రూ.10 వేలు 20 శాతం మందికి కూడా అందలేదు. మండలంలోని కౌండిన్యముక్తి, ఎల్లప్పగూడెం, ముత్యాలంపాడు, బెస్తగూడెం, మాధవరం గ్రామాలు ప్రతియేటా గోదావరి వరదలకు మునుగుతాయి. అయినా 41.15 కాంటూర్‌లో చేర్చలేదు. సిపిఎం పోరాట ఫలితంగా ఇటీవలే 41.15 కాంటూర్లోకి చేర్చిన 10 గ్రామాల్లో లైడార్ సర్వే పేరుతో పూర్తి ముంపులో ఉన్న ఎనిమిది గ్రామాలను మొదటి కాంటూర్ నుండి తొలగించారు. దీంతో 10 గ్రామాల నిర్వాసితులు లబోదిబోమంటున్నారు. ఏడేళ్లుగా మండలంలోని మొదటి విడత ముంపులో ఉన్న బోనగిరి, చీరవల్లి గ్రామాల్లో కొంతమందికి మాత్రమే పునరావాస పరిహారం చెల్లించారు. గుంపునపల్లి, దామరచర్ల, కివ్వాక, కుక్కునూరు ఎ బ్లాక్, గొమ్ముగూడెం, రామచంద్రాపురం గ్రామాల ప్రజలకు నేటికీ పరిహారం ఇవ్వలేదు. వంజంవారి గుంపు గ్రామం ముంపులో ఉన్నా అసలు ముంపే లేదని అధికారులు తేల్చారు, మండల కేంద్రంలోని బస్టాండ్‌కు ఆర్‌టిసి బస్సులు వెళ్లకపోవడంతో విద్యాభ్యాసానికి దూరప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఐదు ప్రాంతాల్లో గిరిజనుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలల్లో కివ్వాక, వెంకటాపురం రాయకుంట కాలనీలు 2022లో వచ్చిన వరదలకు మునిగాయి. ఈ కాలనీల్లో ఎలా ఉండాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గోదావరి వరదలకు వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినా భూపరిహారం ఇవ్వడంతో ఏ ఒక్కరికీ పంట నష్టం వచ్చే అవకాశం లేకుండాపోయింది. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల వైఫల్యమోగాని బెస్తగూడెం గ్రామం పూర్తిగా నీటమునిగి ఇళ్లు పడిపోయినా ఏఒక్కరికీ ఇంటినష్ట పరిహారం రాలేదు.

మండలం యూనిట్‌గా తీసుకొని పరిహారం చెల్లించాలని, ప్రతి కుటుంబానికీ 10 లక్షలు పరిహారం చెల్లించాలని, మిగులు భూముల పరిహారం ఇవ్వాలని సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా పరిహారం చెల్లించాలని, వచ్చే గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని అందరికీ పరిహారం చెల్లించాలని దాచారం, కుక్కునూరు నిర్వాసితులు పోరుకేక పాదయాత్ర బృందానికి వినతిపత్రాలు అందించారు.

ఇల్లు పడిపోయినా ఒక్క రూపాయీ ఇవ్వలేదు

నడిపింటి రమణమ్మ, బెస్తగూడెం

గతేడాది వచ్చిన వరదలకు నా ఇల్లు పడిపోయింది. కూలి పనులు చేసుకుంటేనే కుటుంబం గడుస్తుంది. మా దగ్గర ఇల్లు కట్టుకునే స్తోమత లేదు. ప్రభుత్వం నుండి ఇంటి నష్టం రాలేదని సిపిఎం పాదయాత్ర దృష్టికి తీసుకెళ్లాను.

మీరైనా మమ్మల్ని పట్టించుకోండి

దానూరి అనసూర్య, బెస్తగూడెం

మా గ్రామం పూర్తి ముంపులో ఉంది. ఇటీవల వచ్చిన వరదలకు ఊరు మునిగి ఇళ్లు పడిపో యాయి. నష్ట పరిహారం రాలేదు. సిపిఎం పోరాట ఫలితంగా మా గ్రామం 41.15 కాంటూర్‌లో చేర్చినట్లు ప్రకటించి నెల తిరగకుండానే మొదటి కాంటూర్ నుండి తొలగించినట్లు ప్రకటించారు. మాకు న్యాయం జరిగేలా చూడాలని సిపిఎం బృందాన్ని కోరాను.

గుండెపోటుతో సర్వేయర్ మృతి

తహశీల్దార్, డిటి, విఆర్‌ఒల సంతాపం

ప్రజాశక్తి - ఉంగుటూరు

వెంకటేష్ (ఫైల్)

మండలంలోని యర్ర మిల్లిపాడు గ్రామ సర్వేయర్ ఎన్.వెంకటేష్ (25) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. రోజు లాగానే శుక్రవారం ఉదయం విధులకు హాజరైన వెంకటేష్ మధ్యాహ్నం కాస్త అలసటగా ఉందని చెప్పినట్లు సహసర ఉద్యోగులు తెలిపారు. ఛాతిలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం తొలుత నల్లజర్ల అక్కడి నుంచి దేవరపల్లి అక్కడి నుంచి రాజమండ్రి ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళారు. రాజమండ్రి ప్రయివేట్ ఆసుపత్రిలో జాయిన్ చేసిన కొద్ది సేపటికే వెంకటేష్ మరణించాడు. అతని మృతి బాధాకరమని తహశీల్దార్ ఎవి.రమణరావు సంతాపం తెలిపారు. సర్పంచి తమ్మిన శ్రీను, విఆర్‌ఒలు చంద్రబాబు, నాగరాజు, పంచాయతీ సెక్రటరీ కిషోర్‌బాబు, ఉద్యోగులు ఆసుపత్రికి వెళ్లిన వారిలో ఉన్నారు. వెంకటేష్ చాలా మంచివాడని, అందరితో సౌమ్యంగా ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసేవాడని సచివాలయ ఉద్యోగులు కొనియాడారు. వెంకటేష్ స్వగ్రామం తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ. మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. డిప్యూటీ తహశీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, సిబ్బంది, ఉద్యోగులు వెంకటేష్ మృతికి సంతాపం తెలిపారు.

అత్త ఇంటి ఎదుట కోడలి నిరసన

సర్ది చెప్పిన పోలీసులు

ఇంట్లోకి తీసుకెళ్లిన మామ

అత్త, మామ, ఆడపడుచుతో ప్రాణభయం ఉందంటున్న కోడలు కోమలి

ప్రజాశక్తి - పాలకోడేరు

భర్త చనిపోయి బాధలో ఉన్న కడిమి కోమలికి ఆమె అత్తమామలు, ఆడపడుచు రూపంలో కష్టాలు ఎదురయ్యాయి. దీంతో అత్త ఇంటి ముందే కోడలు నిరసన కార్యక్రమం చేపట్టిన సంఘటన మండల కేంద్రమైన పాలకోడేరులో శుక్రవారం చోటు చేసుకుంది. కోమలి 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి కోమలిని ఆమె మామ కడిమి బాబు రాజేంద్రప్రసాద్‌తో మాట్లాడి లోపలికి పంపించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకోడేరు గ్రామానికి చెందిన కడిమి ప్రదీప్‌తో అదే గ్రామానికి చెందిన కోమలికి 2019లో వివాహమైంది. వీరికి మూడు సంవత్సరాల పాప, సంవత్సరంన్నర బాబు ఉన్నారు. గతేడాది అక్టోబర్ ఎనిమిదో తేదీన తండ్రి మందలించాడన్న కోపంతో కడిమి ప్రదీప్ ఎనముదురు డ్రెయిన్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలం అత్తమామలు కోమలిని పిల్లలను జాగ్రత్తగా చూసుకున్నారు. కొంతకాలం నుంచి ఆస్తి తగాదాలతో కోమలిని దూరం పెట్టారు. ఇది గ్రహించిన కోమలి ఆస్తిలో తనకు పిల్లలకు వాటా ఉందని, అవి పంచాలని అత్త రోజా, మామ బాబు రాజేంద్రప్రసాద్‌ను కోరింది. ఆస్తిని పంచకపోగా ఇంటి నుంచి పంపించేశారని కోమలి ఆరోపిస్తుంది. ఇంటికి రానియ్యకపోవడంతో ఇక చేసేదేమీ లేక శుక్రవారం ఉదయం అత్త ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసింది. పోలీసులు జోక్యం చేసుకొని ఆమెను ఇంట్లోకి పంపించారు. భర్త ప్రదీప్ చనిపోయిన నాటి నుంచి మామ బాబు రాజేంద్రప్రసాద్ తనను శారీరికంగా ఇబ్బందులు పెడుతున్నాడని, అత్త రోజా, ఆడపడుచు ప్రియాంక ఇంట్లోకి వస్తే నీ అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారని వాపోయింది. వాళ్ల ముగ్గురితో తనకు ప్రాణహాని ఉందని కోమలి చెబుతుంది. దీనిపై పాలకోడేరు ఎస్‌ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా కోమలి ప్రస్తుతానికి ఫిర్యాదు చేయలేదని, తనను ఇంటికి పంపించాలనే పోరాటంతో ఆమెను ఇంటికి పంపించామని, దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.

కుష్టు వ్యాధి సర్వే సేవలను వినియోగించుకోండి

సర్వే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ల ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని వైద్యులు లీలా ప్రసాద్ కోరారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో 26వ తేదీన ప్రారంభమైన కుష్టు వ్యాధి సర్వే జులై నెల 16వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య విస్తరణ అధికారి కిషోర్ సంయుక్తంగా గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా కురెళ్లగూడెం గ్రామంలో కొనసాగుతున్న సర్వే తీరు తెన్నులను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు కొనసాగిన సర్వేలో ఆరోగ్య కేంద్ర పరిధిలో 30 మంది వరకు కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు గలవారిని గుర్తించామన్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో సర్వే కార్యక్రమం పూర్తయిన తర్వాత అనుమానిత లక్షణాలు గల వారికి అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. వైద్య పరీక్షల్లో కుష్టు వ్యాధి నిర్ధారణ అయినవారికి అవసరమైన మందులను ఆరోగ్య కేంద్రం ద్వారా సిబ్బంది ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులనూ మోసగించిన జగన్

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన

ప్రజాశక్తి - ముసునూరు

పిల్లల చదువులకు ఏ పేదింటి తల్లి భయపడొద్దని ఎన్నికల సమయంలో పాదయాత్ర చేస్తూ హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చాక ఒక కుటుంబలో ఒక విద్యార్థికే అమ్మఒడి అని 42 లక్షల విద్యార్థులకు మొండి చేయి చూపి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాడని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కి అమ్మఒడి నిధులు మంజూరు చేశానంటున్న జగన్ ఎంతోకాలం అధికారంలో ఉండలేడన్నారు. చంద్రన్న అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇచ్చి వారి చదువులకు భరోసాగా నిలుస్తారన్నారు. ఇక గత టిడిపి ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందించడంతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రతి ఒక్కరికి నిధులను ఇచ్చామని, ఒక్క నూజివీడు నియోజకవర్గంలోనే సుమారు రూ.16 కోట్లకు పైగా సిఎం రిలీఫ్ ఫండ్ కింద బాధితుల ఇంటికి వెళ్లి స్వయంగా తానే అందించానని చెప్పారు. జగన్‌మెహన్‌రెడ్డి వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ అమలు పరుస్తామని బిల్లులు చెల్లించకపోవడంతో అనేక వైద్య సేవలందించడంలేదన్నారు. కోవిడ్ సమయంలో లక్షల కుటుంబాలు అప్పుల పాలైతే ఖర్చుతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రులు నిరాకరించాయన్నారు. రైతు భరోసా పేరుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందన్నారు. ఎన్నికల ముందు రూ.12,500 ఇస్తానన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వాస్తవంగా రూ.18,500 రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.ఆరు వేలుతో కలుపుకొని రూ.13,500 ఇచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. ఇక వడ్డీ లేని పంట రుణాలకు జగన్ రెడ్డి తిలోదకాలు ఇచ్చారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రూ.మూడు లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తే జగన్ రెడ్డి దాన్ని రూ.లక్షకు కుదించాడన్నారు. ఇక రెండు లక్షల బోర్లు వేస్తానన్న జగన్ రెడ్డి ఇప్పటివరకు ఎన్ని బోర్లు వేశారో అధికార పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి పంటల బీమాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో నూజివీడు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనిపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన స్థానిక ఎంఎల్ఎ నూజివీడులో ప్రాసెసింగ్ యూనిట్‌ను తీసుకువస్తానని చెప్తున్నాడని, అది రావడానికి ఎంతకాలం పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు, పార్టీ మండల అధ్యక్షులు దేవినేని ధలరామ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మానం రాంబాబు, మనం వంశీ, అబ్బినేని రాంబాబు, మానం విజయ్‌కుమార్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘుబాబు, ముసునూరు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి తల్లిబోయిన సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు సూర్యదేవర శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు ముసునూరు రాజా, టిడిపి నియోజకవర్గ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

ఐ.ఎ 757/2022 ఇన్ ఓ.యస్.56/2017

కందుకూరి అంజమ్మ ...పిటీషనరు/వాది

మరియు

1)వేములకొండ వెంకటేశ్వర్లు మరి కొందరు ...రెస్పాండెంట్సు/ప్రతివాదులు

R6: మేకపోతుల శ్రీహరి తండ్రి సామయ్య, వయస్సు 50సం॥

R7: మేకపోతుల ఆదిత్య తండ్రి శ్రీహరి, వయస్సు 24సం॥

R8: మేకపోతుల పృధ్వి తండ్రి శ్రీహరి, వయస్సు 21సం॥

R6 to R8 నివాసము: అప్సర థియేటర్ వెనుక, రామాలయంవీధి, కొత్తపేట, నూజివీడు (పోస్టు), మండలం, ఏలూరు జిల్లా.

R9: కొండపి పద్మ భర్త వాసు, వయస్సు 27 సం॥, ఇ.నెం.25-236, దర్గా బజారు, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట పోస్టు, మండలం, పల్నాడు జిల్లా.

పై దావాలోని 3వ ప్రతివాది మేకపోతుల సుబ్బులు చనిపోయినందున ఆమె వారసులైన రెస్పాండెంట్సు 6 నుండి 9 వరకు దావా చేర్పించమని పిటీషను దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును మన్నించమని కోరుచూ యిందలి పిటీషనులో ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూ, తీసికొననందున శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. వాయిదా ది.12-07-2023వ తేది ఉ॥10-30లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని తెలియచేయటమైనది.

వాయిదా: 12-07-2023

ఇట్లు

ముత్తవరపు శ్రీనివాసరావు,
అడ్వకేట్,
10-5-31, అరండల్‌పేట,
నరసరావుపేట-522601,
సెల్:9603037801,
పుల్లగూర శామ్యూల్ జాన్,
న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్:8886311119

జంగారెడ్డిగూడెం పట్టణంలో మహా పాదయాత్ర

కలిసికట్టుగా ఉందాం.. ప్రభుత్వ మెడలు వంచుదాం

'పోలవరం పోరుకేక'లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడిన నేతలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం

పోలవరం నిర్వాసితుల సమస్యలపై రాజకీయ పార్టీలతో పాటు అంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వం మెడలు వంచుదామంటూ సిపిఎం, టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జూన్ 20న ఏటపాక మండలం నెల్లిపాకలో ప్రారంభమైన పోలవరం పోరుకేక పాదయాత్ర 11వ రోజు శుక్రవారం బుట్టాయగూడెం నుంచి ప్రారంభమై మర్లగూడెం, ఏజెన్సీ ముఖద్వారం జంగారెడ్డిగూడెం మీదుగా గుర్వాయిగూడెం వరకు సాగింది. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మర్లగూడెం కొత్తకాలనీ వాసులు హారతులిచ్చి పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. జంగారెడ్డిగూడెం పొలిమేరల్లో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నాయకులు పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. బైపాస్ రోడ్డు వద్ద జంగారెడ్డిగూడెంలోని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ప్రసాద్ కుటుంబ సమేతంగా విచ్చేసి పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. డివైఎఫ్‌ఐ బృందం, స్థానిక సిపిఎం నాయకులు యాత్రకు ఘనస్వాగతం పలికారు. బైపాస్ రోడ్డు వద్ద మార్కెట్ యార్డులో భోజన విరామ అనంతరం జంగారెడ్డిగూడెం జెపి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పాదయాత్ర బృందం తరలివెళ్లింది. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, సిపిఎం రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు, మంతెన సీతారాం, ఎవి.నాగేశ్వరరావు, కె.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎ.రవి, నేతలు కిరణ్, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, వాణిశ్రీ, రాంబాబు, విఆర్‌పురం ఎంపిపి కారం లక్ష్మి, కుంజా రాధ, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ నిర్వాసితుల సమస్యలపై పోరాడాలన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై నాయకులంతా మండిపడ్డారు. ఇది జాతీయ సమస్య అని, బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై అంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్య పరిష్కారమయ్యే వరకూ అంతా కలిసికట్టుగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సభ అనంతరం పాదయాత్రలో నిర్వాసితుల నుంచి వచ్చిన సమస్యలు కాలనీల్లో పరిస్థితులపై నాయకులంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గఫూర్ కాలికి గాయం..

పోలవరం పోరుకేక మహా పాదయాత్రలో పాల్గొన్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ కాలికి గాయమైంది. బుట్టాయగూడెం నుండి ప్రారంభమైన యాత్రలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. పాదయాత్రలో నడుస్తున్న క్రమంలో రోడ్డుపై ఉన్న గోతుల్లో ఆయన అదుపు తప్పి పడిపోయారు. మోకాలుకు గాయం కావడంతో కార్యకర్తలు హుటాహుటీన జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. డాక్టర్ వజ్రకిరణ్ గఫూర్‌కు వైద్య సేవలందించారు.

మహిళా వాలంటీర్లతో వివిఎస్ఆర్

అలరించిన రేలారే రేలా

పట్టణంలో ప్రజానాట్య మండలి కళాకారులు, గిరిజన యువత ప్రదర్శించిన రేలరే రేలా నృత్యం అందరినీ ఆకట్టుకుంది. శుక్రవారం సాయంత్రం జంగారెడ్డిగూడెం పట్టణానికి పోలవరం పోరుకేక పాదయాత్ర చేరుకుంది. ఈ నేపథ్యంలో పట్టణంలో జెపి సెంటర్ వద్ద రేలారేలా నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు, పలువురు నిర్వాసితులు ఈ నృత్యంలో పాల్గొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు వారితో జత కలిశారు.

కళాకారుల నృత్య ప్రదర్శన

మజ్జిగ అందించిన మర్లగూడెం కొత్త కాలనీ వాసులు

పోలవరం పోరుకేక మహా పాదయాత్ర బృందాన్ని జనం ఎక్కడికక్కడ ఆదరిస్తున్నారు. యాత్ర శుక్రవారం మర్లగూడెం కొత్తకాలనీకి చేరుకునేసరికి కాలనీవాసులు హారతులిచ్చి పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అలాగే మజ్జిగ పంపిణీ చేసి దాహార్తి తీర్చారు. దీంతోపాటు స్థానికులు అల్పాహారం ఏర్పాటు చేయడం విశేషం.

నిర్వాసితుల ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్ర

ఎ.రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి

నిర్వాసితులను విచ్ఛిన్నం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. పాదయాత్ర బృందం వస్తుందని తెలిసి పైడిపాక, గుర్వాయిగూడెంలో నిర్మించిన కాలనీల్లో ఉన్న పైడిపాక, రామయ్యపేట నిర్వాసితులను అప్పటికప్పుడు ధవళేశ్వరం డ్యామ్ వద్దకు రావాలని, మీకు రావాల్సినవి వెంటనే చేసేస్తామంటూ నమ్మబలికి తీసుకెళ్లడం దుర్మార్గమన్నారు. చల్లావారిగూడెంలో పది వేల ఇళ్లు కడుతున్నారని, జంగారెడ్డిగూడెం జనాభాతో సమానం కాబోతుందని అన్నారు. అంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. సంఘీభావం తెలుపుతున్న పార్టీలు, సంఘాలు, సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి మానుకొండ జీవరత్నం అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసల సూర్యారావు పాల్గొన్నారు.

నిర్వాసితులకు అన్యాయం చేసిన ప్రస్తుత, గత ప్రభుత్వాలు

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య

పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య సంఘీభావం తెలిపారు. జంగారెడ్డిగూడెం పొలిమేర వద్ద ఈశ్వరయ్యతోపాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం పాదయాత్రతోపాటు మార్కెట్ యార్డ్ వరకు కొనసాగారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. గతంలో టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు నిర్వాసితులకు అన్యాయం చేశాయని తెలిపారు. గతేడాది ముంపునకు గురైన నిర్వాసిత గ్రామాలకు నేటికీ పరిహారం అందలేదన్నారు. నిర్వాసితుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని, ఐటిడిఎ పిఒ స్థానంలో ఇన్‌ఛార్జీలు పని చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిపిఎం చేపట్టిన 'పోలవరం పోరుకేక' మహా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం చేసే పోరాటంలో జనసేన తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు.

కె.ధనలక్ష్మి

సిహెచ్.నరసింగరావు

జెట్టి గురునాధరావు

పార్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జి.కొత్తపల్లిలోని ఎంఎస్ఎంఇ పార్క్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గౌతమీ సమావేశపు హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో మొదటి విడతలో 80 ఎకరాల్లో ఎంఎస్ఎంఇ పార్క్‌లో ఏర్పాటు చేసేందుకు అనువైన సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుపై అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వట్లూరులో ఎంఎస్ఎంఇ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిర్దేశించిన సమయంలోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. 66 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు వివిధ పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకోగా 59 మందికి అనుమతులు మంజూరు చేశారన్నారు. జగనన్న బడుగు వికాసం పథకం కింద 29 మంది పారిశ్రామిక వేత్తలకు రూ.5.30 కోట్లతో ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. పిఎంఇజిపి కింద అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, బ్యాంకుల నుంచి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖాధికారులను, బ్యాంకు అధికారులను ఆదేశించారు.

భీమవరంలో

నూజివీడులో

విద్యుత్ భారాలపై భగ్గుమన్న వామపక్షాలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక భారాలు మోపే విధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యాన స్థానిక విద్యుత్ భవన్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో 'పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలి, ప్రజలపై భారాలు మోపడం సిగ్గు-సిగ్గు, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించాలి' అంటూ నినదించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బి.సోమయ్య, ఎంసిపిఐ (యు) జిల్లా నాయకులు ఎస్.నాగరాజు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ షా ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టాన్ని అమలు చేయటంలో రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుభాగాన ఉండి ప్రజలపై తీవ్రమైన భారాల మోపుతోందని విమర్శించారు. సామాన్యులే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా భరించలేని విధంగా విద్యుత్ ఛార్జీలు పెరిగాయని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు బిగించి వాటి ఛార్జీలు కూడా ప్రజల దగ్గర వసూలు చేయటానికి పూనుకుంటున్నారని విమర్శించారు. ఒకపక్క పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు' విద్యుత్ ఛార్జీలు పెంచడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు బద్దా వెంకట్రావు, ఎర్రా శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వరరావు, కడుపు కన్నయ్య, వి.సాయిబాబా, సిహెచ్.సీతయ్య, ఎం.రాము, బి.వీరభద్రం, రమణ, తెర్లపు శ్రీను, పొట్టేలు పెంటయ్య, కొండేటి బేబీ, అడ్డగర్ల ఇందిరా, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, ఉప్పులూరి భవాని పాల్గొన్నారు.

చింతలపూడి: విద్యుత్ ఛార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలని స్థానిక ట్రాన్స్‌కో ఎడిఇ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ, టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సిపిఎం నాయకులు ఎస్.సూర్యకుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి దొంతా కృష్ణ, టిడిపి నియోజకవర్గ నాయకులు మారుమూడి థామస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు తొర్లపాటి బాబు, ఎస్కె.జానీ, ఎస్కె.కాలేషా, మాణిక్యాలరావు, వాసు, బోడ నాగభూషణం, బోడ అనీష్, మన్యం సత్తిబాబు, అప్పారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ పెనుభారంగా మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి ఎన్ఆర్.హనుమాన్, వి.దుర్గారావు, ఆర్.మరియదాసు, ఎ.వసంతరావు, సాయి, చాట్ల పుల్లారావు, బత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గణపవరంలో

పెనుగొండలో

తాడేపల్లిగూడెంలో

ఉండిలో

విద్యుత్ భారాలు ఉపసంహరించుకోకపోతే ప్రజాగ్రహం తప్పదు

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం - భీమవరంలో వామపక్షాల ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ట్రాన్స్‌కో డిఇ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. దీంతో ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో సామాన్య ప్రజలు నడ్డి విరిచే విధంగా రేట్లు పెంచిందని, వాటిని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మరోపక్క వేళాపాలా లేని కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలు అరికట్టలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడానికి వెనుకాడటం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణల ఫలితంగా రైతులు, ఎస్‌సిలు, ఎస్‌టిలకు ఇచ్చే విద్యుత్ సబ్సిడీలు రానున్న రోజుల్లో ఎత్తివేసే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఇప్పటికైనా గమనించి ఈ విధానాలను తిప్పికొట్టాలని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సిహెచ్.రంగారావు, ఫార్వర్డ్ బ్లాక్ పట్టణ నాయకులు డి.శ్రీనివాసరాజు మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివిధ రూపాల్లో ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించాలని, లేనిపక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ ధర్నాలో సిపిఎం నాయకులు బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, ఎం.ఆంజనేయులు, బొక్కా సత్యనారాయణ, కలిపిండి సత్యనారాయణ, సిపిఐ నాయకులు సీతారాం ప్రసాద్, ఎం.లక్ష్మీపతిరాజు, త్రిమూర్తులు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు వెంకటపతిరాజు, డి.శ్రీను, ఎం.పరదేశి పాల్గొన్నారు.

ఆచంటలో

తాడేపల్లిగూడెం: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జయలక్ష్మి థియేటర్ ఎదురుగా ఉన్న సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, సిపిఎం నేత కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, జనపరెడ్డి ఈశ్వరరావు, పతివాడ నాగేంద్రబాబు, యడవల్లి వెంకన్న, అయినాల ధర్మారావు, అయినాల సత్యనారాయణ, అగుర్తుల రామోహనరావు, రోకళ్ల లోవరాజు పాల్గొన్నారు.

గణపవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి హెచ్చరించారు. శుక్రవారం పిప్పర విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చిన్న నాగేశ్వరరావు, ఎం.పెంటారావు, శ్వేతా శ్రీను, ఎస్.సంజీవరావు పాల్గొన్నారు.

పాలకోడేరు: పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.అశ్రియ్య మాట్లాడారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దున్న మరియమ్మ, వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి, స్వామి పాల్గొన్నారు.

ఆచంట: విద్యుత్ భారాలను ఉపసంహరించాలని కోరుతూ స్థానిక సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడుతూ ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై మరిన్ని భారాలను మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ అధికారి జి.సరితకు వినతిపత్రం అందజేశారు. అక్కడ నుంచి కచేరీ సెంటర్‌కు చేరుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వద్దిపర్తి అంజిబాబు, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, రంగారావు, సుబ్బారావు, రాజు, తలుపురి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, ప్రసాద్, గెద్దాడ వెంకటేశ్వరరావు, బొర్రా ధర్మారావు, కొండేటి సత్యనారాయణ, మోహన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి: పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం ఎఇ ముదునూరి మాధవరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చీర్ల శేషు, చీర్ల శ్రీనివాస్, చిప్పాడ బుచ్చేశ్వరరావు, మజ్జి నాగేశ్వరరావు, కడలి నాగేశ్వరరావు, వంజరపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

పెనుగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు విద్యుత్ ఛార్జీల రూపంలో షాక్ ఇస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యాన స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎడిఇ ఎం.నిరంజన్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నేతలు షేక్ పాదుషా, మాదాసు నాగేశ్వరరావు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

డయాబెటిస్ రోగులు కంటి పరీక్షలు చేయించుకోవాలి

ఎస్‌వియస్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ ఆప్తమాలజీ డాక్టర్ కన్నెగొళ్ల అనుదీప్, ఎంఎస్

ప్రజాశక్తి - ఏలూరు

డయాబెటిస్ వల్ల కంటి నరాల్లో వచ్చే మార్పులను డయాబెటిక్ రెటీనోపతి అంటారని ఎస్‌వియస్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ ఆప్తమాలజీ డాక్టర్ కన్నెగొళ్ల అనుదీప్ (ఎంఎస్) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. చాలా మంది డయాబెటిస్ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోరని, వైద్యులు సూచించిన ప్రకారం ఆహార నియమాలు పాటించడం, వ్యాయామం చేయడం వంటి విషయాల్లో అలసత్వం వహించడం వల్ల వ్యాధి రోజురోజూ పెరిగిపోతుందని తెలిపారు.

రెటీనోపతి ఎలా వస్తుంది...

కంటి చూపులో ముఖ్యపాత్ర పోషించేది రెటీనా. డయాబెటిస్ వల్ల కంటి నరాల్లో ఉండే రక్తనాణాలు దెబ్బతింటాయి. క్రమంగా రక్తనాణాల్లో నుంచి రక్తం మధ్య భాగాల్లోకి లీకవుతుంది. ఫలితంగా రెటీనాలో వాపు కనిపిస్తుంది. దానివల్ల చూపు దెబ్బతింటుంది. ఈ వ్యాధి రెండు కళ్లకూ ఒకేసారి రావొచ్చు.

నిర్ధారణ ఇలా..

కంటి పరీక్షల ద్వారా చాలా రకాల వ్యాధుల గురించి తీసుకోవచ్చు. డయాబెటిస్ వల్ల వ్యాధి గ్రస్తులకు కిడ్నీ, గుండె వంటి ఇతర సమస్యలు ఉన్నాయో లేదో కూడా ఈ పరీక్ష ద్వారా తెలుసుకోవడం సులభం.

నియంత్రణ ఇలా ..

రెటీనోపతి రాకుండా నివారించగల ఉత్తమమైన మార్గం డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవడమే. డయాబెటిస్ ఉన్నవాళ్లు తినే ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా వ్యాయాయం చేయడం తప్పనిసరి. ప్రతి నెలా తప్పకుండా షుగర్ టెస్టులు చేయించుకోవాలి. ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలి. చికిత్స డయాబెటిక్ వల్ల కంటి నరంలో వాపుకాని, నీరుగాని చేరకుండా అవకాసం ఉంది. దీనికి కంటికి సంబంధించి ఇన్‌జెంక్షన్లు అందుబాటులో ఉన్నాయి. కంటి నరం స్కానింగ్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలి. డయాబెటిక్ రెటీనోపతి వల్ల కంటి నరంలో రక్తం చేరుకునే అవకాశం ఉంటుంది. దీనికి లేజర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సరైన సమయంలో కంటి పరీక్షలు చేయించుకుకుని వ్యాధి తీవ్రతను అర్థం చేసుకుంటే చూపును కాపాడుకోవచ్చు.

4న భీమవరంలో అల్లూరి జయంత్యుత్సవాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈనెల నాలుగో తేదీన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతోత్సవాలను అల్లూరి సీతారామరాజు సేవా సమితి, క్షత్రియ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. శుక్రవారం భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా అల్లూరి సీతారామరాజు కాంచన విగ్రహం వద్ద గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలో గతేడాది అల్లూరి 125వ జయంతోత్సవాల్లో 30 అడుగుల విగ్రహాన్ని ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని, ఈ ఏడాది హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మా, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌లు అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు శ్మృతివనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్ష కార్యదర్శి గాదిరాజు సుబ్బరాజు, చెరుకువాడ సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ భీమవరంలో 400 బైక్‌లతో ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. ఈ ర్యాలీ ఎస్ఆర్ కెఆర్ కళాశాల నుంచి బివి.రాజు విగ్రహం, ప్రకాశం చౌక్ మీదుగా అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వరకూ జరుగుతుందని, అనంతరం సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్దరాజు వేణుగోపాలరాజు, నారాయణరాజు, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, వేగేశ్న రామకృష్ణంరాజు, సిహెచ్ ఝాన్సీ, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జులై 1 నుంచి 30వ తేదీ వరకూ జగనన్న సురక్షను ప్రారంభించనున్నామని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల అవసరాలను గుర్తించి సురక్ష ద్వారా పనులు పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, అంగన్వాడీలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొంటారని తెలిపారు. లబ్ధిదారులకు కావాల్సిన కుల, ధ్రువీకరణ, ఆదాయ, జనన, మరణ ఇతర పత్రాలను అందజేస్తామని ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పవన్‌పై ఎంఎల్ఎ ఫైర్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై ఎంఎల్ఎ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పవన్ ప్యాకేజీ స్టార్ అని అందరికీ తెలుసన్నారు. చంద్రబాబు ఇంటికి వీధి గుమ్మంలో వెళ్లిన పవన్ ప్యాకేజీ తీసుకుని దొడ్డిదారిన వెళ్లిపోయాడని తెలిపారు. పార్టీని ప్యాకేజీ కోసం అమ్మేయడం సరికాదని విమర్శించారు. ఎప్పుడు ఏం మాట్లాడతారో పవన్‌కే అర్థం కాదన్నారు.

ఎంపిటిసిలను గౌరవించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - అత్తిలి

సంతకాల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన ఎంపిటిసిలను వైద్యులు గౌరవించాలని, సమావేశానికి రానిపక్షంలో డాక్టర్లు తగిన సంజాయిషీ చెప్పాలని ఎంపిపి మక్కా సూర్యనారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ వివివిఎస్.రామారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అత్తిలి పిహెచ్‌సి డాక్టర్ సంతకం కోసం వెళితే తనకు తగిన మర్యాద ఇవ్వలేదని గుమ్మంపాడు ఎంపిటిసి ఎన్.సత్యనారాయణ ఎంపిపికి తెలిపారు. ఈ సందర్భంలో వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో వెంటనే సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు. లేనిపక్షంలో ముందుగా సమాచారం ఇవ్వాలని లేకుంటే తగిన సంజాయిషీ ఇవ్వాలన్నారు. సమావేశ సమయంలో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని , అదేవిధంగా ప్రతి పంచాయతీలో జరిగే కార్యక్రమానికి ఎంపిటిసిలకు ఆహ్వానం ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపిపి మక్కా సూర్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా సర్పంచి, ఎంపిటిసిలు ఎంపిపికి శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి అడ్డాల జానకి, జెడ్‌పి కోఆప్షన్ మహమ్మద్ అబీ ఉద్దీన్, ఒకటో ఎంపిపి కారం శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం అందించాలి

ప్రజాశక్తి - పాలకోడేరు

పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని చాలా మంది విద్యార్థులు తినడం లేదని వారందరూ తినే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని మధ్యాహ్న భోజన నిర్వహణ జిల్లా కోఆర్డినేటర్ కె.కృష్ణారావు అన్నారు. శుక్రవారం మోగళ్లు గ్రామంలోని మెయిన్ పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణను ఆయన ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. పాఠశాలలు బాగానే ఉన్నా హైస్కూల్లో చదువుకుంటున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులు చాలామంది భోజనం చేయడం లేదని, పాఠశాలలో భోజనం చేసేలా ఉపాధ్యాయులు చూడాలని అన్నారు. అనంతరం పాఠశాలలోని బాత్రూమ్‌లు, తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

దానయ్యనాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి - పాలకొల్లు

నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతనంగా భారీ మెజార్టీతో ఎన్నికైన చల్లా దానయ్య నాయుడును పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తలుపులు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జివి.సుబ్బారావు, పాలకొల్లు బార్ అసోసియేషన్ పలువురు సభ్యులు, సీనియర్ న్యాయవాదులు అభినందించారు.

పోలవరం నిర్వాసితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి - ఆచంట

పోలవరం నిర్వాసితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోలవరం పోరుకేక యాత్రకు సంఘీభావంగా శుక్రవారం ఆచంట కచేరీ సెంటర్లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రూ.3,576 నగదు సేకరించారు. ఈ సందర్భంగా పోరు కేక యాత్రకు విజయవంతం కావాలని కోరారు. విరాళాలు సేకరించిన వారిలో సిపిఎం నాయకులు వద్దిపర్తి అంజిబాబు, ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, తోటపల్లి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు, తలుపురి బుల్లబ్బాయి, గెద్దాడ వెంకటేశ్వరరావు, కుసుమే జయరాజు రంగారావు సత్యనారాయణ ఉన్నమట్ల పద్మారావు ఉన్నారు.

పొలమూరు డ్రెయిన్ ప్రక్షాళన చేయండి

ప్రజాశక్తి - వీరవాసరం

పెనుమంట్ర మండలం ప్రారంభమై వీరవాసరం మండలంలో నవుడూరు మీదుగా బసవరాజు కోడులో కలిసే పొలమూరు డ్రెయిన్‌ను ప్రక్షాలన చేయాలని సిపిఎం బృందం అధికారులను డిమాండ్ చేసింది. ఈ మేరకు డ్రెయిన్ పరిస్థితిని సిపిఎం బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నేత జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ డ్రెయిన్ చెత్తా చెదారంతో పూడుకుపోయిందన్నారు. ఈ పూడిక వల్లే గత దాళ్వా సమయంలో కురిసిన వర్షాల వల్ల పొలమూరు, కొణితివాడ, ఉత్తరపాలెం, పడమటిపాలెం గ్రామాల్లో సుమారు ఐదు వందల ఎకరాల ఆయకట్టు ముంపునకు గురైందన్నారు. ఈ డ్రెయిన్ పూడిక వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ సంబంధిత అధికారులకు పలుమార్లు మెమోరాండంలు ఇచ్చామని తెలిపారు. ప్రస్తుతం సార్వా సీజన్‌లో కురిసే అధిక వర్షాల వల్ల నారుమడుల సమయంలోనే ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. క్రమం తప్పకుండా డ్రెయిన్ పూడికను తీయకపోతే ఏటా రైతులు నష్టపోతున్నారన్నారు. తక్షణం అధికారులు డ్రెయిన్‌ను పరిశీలించి పూడిక తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ, యాళ్లబండి నారాయణమూర్తి, కేతా జ్యోతీబసు, మైగాపుల రాంబాబు, అయినంపూడి బాబూరావు, బొంతు రామారావు పాల్గొన్నారు.

అల్లూరి చదివిన పాఠశాలను అభివృద్ధి చేస్తాం

నరసాపురం టౌన్: అల్లూరి సీతారామరాజు చదివిన పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం గుర్తించిందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక టేలర్ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో విడత జగనన్న అమ్మఒడి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతేడాది టేలర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం పాఠశాల మూసివేసిన పరిస్థితుల్లో పాలకవర్గం ప్రభుత్వ సహకారాన్ని కోరారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వ పాఠశాలగా అభివృద్ధి చేసేందుఉ రంగం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటినుంచి ఆ పాఠశాల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని తెలిపారు. భవిష్యత్తుఓ ఈ పాఠశాలలో జూనియర్ కళాశాల కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యనందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల ఛైర్ పర్సన్ బర్రె లీలా, మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, విద్యా మౌలిక వసతుల సంక్షేమ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

న్యాయబద్ధంగా ఎంఇఒలను నియమించాలి

తణుకురూరల్: మండల విద్యాశాఖాధికారులను న్యాయబద్ధంగా నియమించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఇఒ-1 పోస్టులను కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలనుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీ విషయంలో పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు మధ్య వివాదం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నందున్న, 2017లో అడ్‌హక్ పద్ధతిలో సర్వీస్ రూల్స్‌ను సవరిస్తూ ఎంఇఒ పోస్టులను భర్తీ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం 73,74 జిఒలు పెండింగ్‌లో ఉన్నందున ఎంఇఒ పోస్టులను అధిక సంఖ్యలో దాదాపు 98శాతం పనిచేస్తున్న పంచాయితీరాజ్ ఉపాధ్యాయులతో కాకుండా అతి తక్కువ శాతంగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో నియామకాలు చేపడితే ఎపిటిఎఫ్ సంఘంతో కలిసి వచ్చే ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
ఉంగుటూరు మండలంలోని ప్రజలకు, రేయింబవళ్ళు ఆదర్శంగా సేవలు అందిస్తూ...
చేబ్రోలు పిహెచ్‌సికి అవార్డులు సాధించిన వైద్యులు, వైద్య సిబ్బందికి అభినందనలతో...
డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
డా॥ కలిదిండి సుబ్బరాజు వర్మ
వైద్యాధికారి, చేబ్రోలు పిహెచ్‌సి
ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా
డా॥ డి.శ్రావణ్ రెడ్డి
వైద్యాధికారి, చేబ్రోలు పిహెచ్‌సి
మరియు ఆసుపత్రి, సబ్ సెంటర్ స్టాఫ్, ఇతర సిబ్బంది, ఉద్యోగులు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
చేబ్రోలు, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజల కొరకు ప్రజా శ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న వైద్యులకు, వైద్యాధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ సిహెచ్.బేబి కమల
సూపరింటెండెంట్
ఏరియా ఆసుపత్రి, జంగారెడ్డిగూడెం
డా॥ కె.వజ్రకిరణ్
సివిల్ సర్జన్ మరియు ఎనస్థటిస్ట్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో... Cell: 94915 05742
శ్రీకృష్ణ మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాల
Dr. Boyina Vidya Sagar, B.D.S., FAGE (Manipal)
Dr. Likhita, B.D.S., M.D.S., Orthodentist
Opp. SBI ATM, Taluk Centre, Main Road,
KAIKALUR-521333 ☎ 08677-222542 ✆ 83329 62542

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజల కొరకు ప్రజా శ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న వైద్యులకు, వైద్యాధికారులకు ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
సురేష్ మెడికల్స్
చాట్రాయి, ఏలూరు జిల్లా
బి.అనిల్‌కుమార్ (ఎపిఎంపి)
కృష్ణవేణి రక్తపరీక్షా కేంద్రం
చాట్రాయి, ఏలూరు జిల్లా
అన్నిరకాల రక్త పరీక్షలు చేయబడును
కె.శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్

దంతాలను సంరక్షించుకోవాలి

స్టార్ డెంటల్ హాస్పటల్ డాక్టర్ శ్రీహర్ష, ఎండిఎస్

దంతాలను సంరక్షించుకోవాలని, దంతాలు ఊడితే ఆధునిక విధానం ద్వారా అందంగా కట్టించుకోచ్చని స్టార్ డెంటల్ హాస్పటల్ డాక్టర్ శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. దంతాలు తీయించుకున్న తరువాత లేదా ఊడిపోయినా వాటిని మళ్లీ కట్టించుకోచ్చని తెలిపారు. శాశ్వత దంతాలు మనం తీసుకున్న ఆహారం నమలడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి పన్నూ ఒకదాని ఆధారంగా మరొకటి అమర్చబడి ఉంటాయని, దంతం తొలగించిన తర్వాత ఖాళీకి రెండు పక్కలా ఉన్న దంతాలు వాటి అమరిక, ఆధారం కోల్పోయి పక్కకు జరుగుతాయని తెలిపారు. అలా జరగడం ద్వారా దంతానికి, దంతానికి మధ్య ఖాళీ వచ్చి ఆహారం నిల్వ ఉండిపోయి పూర్తిగా పుచ్చుగా మారే అవకాశం ఉందని చెప్పారు. పైన దంతం కిందికి మార్పులు వస్తాయని తెలిపారు. దంతాల అమరికలో మార్పులు జరగడం వల్ల నోరు తెరుచుకోవడానికి సహకరించే జాయింట్ (టెంపోరో మాండిబ్యులర్ జాయింట్) అరిగి నోరు తెరుచుకోవడంలో సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ముందు వరుస పళ్లు అందంతో పాటు మాట్లాడడానికి ఉపయోగపడతాయని, కాబట్టి వాటిని కోల్పోయినప్పుడు మాట స్పష్టత కూడా కోల్పోతారని తెలిపారు. తద్వారా ఆత్మవిశ్వాసం సడలి నలుగురిలో మాట్లాడటానికి, నవ్వడానికి సంకోచిస్తారని తెలిపారు. దంతాలు ఎక్కువ సంఖ్యలో లేకుంటే నోటి వర్టికల్ డైమన్షన్ తగ్గి నోటి చివర అంటే పెదవుల మూలాల్లో లాలాజలం ఉండిపోయి ఫంగల్ ఇన్ఫెక్షన్ వస్తుందని తెలిపారు. (క్యాండీ డియాసిస్) కాబట్టి పన్ను తీయించుకున్న వెంటనే వాటిని కట్టించుకోవడం ద్వారా పైన సూచించిన వాటి నుంచి దంతాలను కాపాడవచ్చని తెలిపారు. దంత సమస్యలు వస్తే దగ్గరలోని దంత వైద్యుడిని సంప్రదించి అనువైన విధానంలో దంతాలను కట్టించుకోవాలని పేర్కొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తోటి డాక్టర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్య సిబ్బందికి అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ఆశ వర్కర్స్ యూనియన్
(అర్బన్), ఆకివీడు, ప॥గో॥జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి, ప్రజలకు మా శుభాకాంక్షలు
ఎం.ఎస్.ఆర్. నర్సింగ్ హోమ్
బస్టాండ్ రోడ్, నూజివీడు, ఏలూరు జిల్లా
షుగరు వ్యాధికి ప్రత్యేకముగా చూడబడును
బిపి, గుండె, ఊపిరితిత్తులు, నరముల వ్యాధుల నిపుణులు
డా॥ బి.వి.రాఘవరావు, (MD)

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజలకు వైద్యం ద్వారా సేవలందిస్తూ... అందరికీ ఆరోగ్యం అందిస్తున్న డాక్టర్లకు, వైద్య సిబ్బందికి, మా శుభాకాంక్షలు
కృషి డయాగ్నోస్టిక్ సెంటర్
తణుకు, పశ్చిమగోదావరి జిల్లా
ఇచ్చట అన్నిరకముల రక్త పరీక్షలు చేయబడును
జి.వి.చంద్రశేఖర్, సెల్: 9440629468

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..

వర్షాకాలం.. అప్రమత్తత అవసరం

కాళ్ల వైద్యాధికారి రాజ్‌కుమార్

ప్రజాశక్తి - కాళ్ల

వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సూచనలు పాటించాలని కాళ్ల వైద్యాధికారి రాజ్‌కుమార్ అన్నారు. ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలందిస్తామని చెప్పారు. వర్షాకాలం ఆరంభం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డాక్టర్ : వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నాం. నిరంతరం వైద్య బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యవేక్షిస్తున్నారు. బ్లీచింగ్ వేయిస్తున్నాం. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా వెళ్లే ఏర్పాటు చేయాలి.

ప్రశ్న : మండలంలో ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయి?

డాక్టర్: 13 సబ్ సెంటర్లు ఉన్నాయి. 21 గ్రామ సచివాలయాల్లో 21 మంది ఎఎన్ఎంలు ఉన్నారు.

ప్రశ్న : వర్షాకాలంలో వ్యాధుల పట్ల ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్ :కలుషిత నీరు తాగకుండా కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడి వేడి ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకూ ఇంటి ఆహారం తీసుకోవాలి. జ్వరం, ఇతర ఎలాంటి సమస్యలున్నా దగ్గర్లోని సబ్ సెంటర్, పిహెచ్‌సి వైద్యులను సంప్రదించాలి.

ప్రశ్న : వైద్య సిబ్బంది వైద్య సహాయం ఎలా ఉంది?

డాక్టర్ : ఎఎన్ఎం, ఎంపిహెచ్ఎ, హెచ్‌సిల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఫీవర్ సర్వేలు చేస్తున్నాం. వైద్య సేవలు అందిస్తున్నాం. క్షేత్రస్థాయి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోగాలతో ఉన్నవారిని ముందే గుర్తిస్తూ వారికి వైద్య సహాయం అందిస్తున్నాం.

ప్రశ్న : పిహెచ్‌సిలో సిబ్బంది కొరత ఉందా?

డాక్టర్ : ఒక ఎల్‌టి పోస్ట్ ఖాళీగా ఉంది.

ప్రశ్న : పిహెచ్‌సిలో మందుల కొరత ఉందా?

డాక్టర్ : మందుల కొరత లేదు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న : మండలంలో డెంగీ, మలేరియా కేసులు ఎన్ని నమోదయ్యాయి?

డాక్టర్ : మండలంలో డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా కేసులు ఇప్పటివరకూ ఒక్కటి కూడా నమోదు కాలేదు. ముందస్తుగా వాటిని ఎదుర్కొనేందుకు అన్నిరకాల చర్యలూ తీసుకుంటున్నాం.

ప్రశ్న : రోజు ఓపి ఎంత ఉంటుంది? ఏయే ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు?

డాక్టర్ : రోజుకు 70 నుంచి 80 మంది వరకూ వస్తుంటారు. 21 గ్రామ సచివాలయం నుంచి ప్రజలు ఎప్పుడూ వస్తుంటారు.

కంటిలో ముఖ్యభాగం కార్నియా

ఆదర్శ, ఆశ్రం హాస్పటల్ డాక్టర్స్ ఎంవి.సదాశివరావు, ఎంఎస్ఎస్ కీర్తి, ఎంఎస్, ఆఫ్తాల్

మన కంటిలో నల్లగుడ్డు అంటే కార్నియా చాలా ముఖ్యమైన భాగమని, చూపు బాగా కనిపించటానికి కార్నియా చాలా అవసరమని ఆదర్శ, ఆశ్రం హాస్పటల్ డాక్టర్స్ ఎంవి.సదాశివరావు, ఎంఎస్ఎస్ కీర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. ఎక్కువ సమయం కంప్యూటర్, మొబైల్ చూసేవారికి కార్నియా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. దీన్ని కంప్యూటర్ విజన్ సింట్రోమ్ అంటారని తెలిపారు. కంటిలో ఉత్పత్తి అయ్యే నీరు కార్నియాపై తేమగా చేరి చూపు బాగా కనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సేపు స్క్రీన్ చూసేటప్పుడు కన్నురెప్ప వేయడం మర్చిపోతామని, స్క్రీన్ వైపు దీర్ఘంగా చూడడం వల్ల బయట వాతావరణంలోని గాలివల్ల కార్నియా మీద తేమంతా ఆవిరి అయిపోతుందని తెలిపారు.

లక్షణాలు..

1.కళ్లు మసకలు, 2.తలనొప్పి 3.కళ్లు దురదలు, మంటలు, 4.కళ్ల నుంచి నీరు కారడం

కంప్యూటర్ విజన్ సిడ్రోమ్ నివారణ ఇలా

1.ఎక్కువగా ఆకు కూరలు తినాలి.
2.స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్‌ను తగ్గించాలి.
3. 20 నిమిషాలు స్క్రీన్ చూస్తే 20 సెకండ్లు కళ్లు మూసుకొని ఉండాలి. లేదా దూరంగా చూడాలి. దీన్ని 20-20 రూల్ అంటారు. టియర్ సబ్‌స్టిట్యూట్ ఐ డ్రాప్స్ నేత్ర వైద్య నిపుణులను సంప్రదించి, పరీక్షలు అయ్యాక డ్రాప్స్ మొదలు పెట్టాలి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీ లాస్య కంటి మరియు దంత వైద్యశాల
మా వద్ద లభించు సేవలు
★ సమగ్ర కంటి పరీక్ష
★ కంటి శుక్లం శస్త్ర చికిత్స
★ డయాబెటిక్ ఐ కేర్
★ రిఫ్రాక్టివ్ పరీక్ష
★ యువియా
★ నీటి కాసులు (గ్లకోమా) గుర్తింపు చికిత్స
★ కాంటాక్ట్ లెన్స్
★ ఎ-స్కాన్
★ స్లిట్‌ల్యాంప్ పరీక్ష
★ చిన్నపిల్లల కంటి సమస్యలు
★ తలనొప్పి
★ పార్శ్వనొప్పులకు చికిత్స
మా బ్రాంచ్‌లు
శ్రీ లాస్య కంటి వైద్యశాల
రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా, కైకలూరు
సెల్: 77994 49241
ఉ॥10:00 నుండి మ॥1:00 వరకు
సా॥6:00 నుండి 9:00 వరకు
శ్రీ లాస్య కంటి వైద్యశాల
పంచాయితీ ఆఫీసు ప్రక్కన, కలిదిండి
సెల్: 87122 55665
ఉ॥10:00 నుండి రా॥8:00 వరకు
డా॥ డి.రాజగోపాల్ BDS
డా॥ ఎ.ప్రశాంతి MBBS, MS, Opthology
కలిదిండిలో సంప్రదించు సమయం మధ్యాహ్నం 3:30 ని॥ నుండి సాయంత్రం 5:30 ని॥ వరకు
::Contact::
99899 14487, 08677-223696

తలకు దెబ్బ తగిలితే ఇలా చేయండి

ఆంధ్రా హాస్పిటల్ న్యూరాలజీ సర్జన్ డాక్టర్ విజయ్‌ప్రసాద్, ఎంఎస్

ప్రమాదంలో తలకు దెబ్బతగిలితే జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రా హాస్పటల్ న్యూరాలజీ సర్జన్ డాక్టర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. ప్రమాదాల నేపథ్యంలో తలకు దెబ్బతగిలితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- తలకు దెబ్బ తగిలిన వెంటనే పేషెంట్‌ను గాలి, వెలుతురు బాగా ఉన్న ప్రదేశానికి మార్చాలి.
- పేషెంట్‌కు తల నుంచి బాగా రక్తం వస్తే దానికి పసుపు రాయడం గానీ, పసరు పట్టడం గానీ చేయకూడదు. ఒక పొడి గుడ్డను దెబ్బమీద గట్టిగా నొక్కి పెట్టుకోవాలి.
- పేషెంట్ స్పృహలో ఉన్నాడో లేదో చూడాలి. స్పృహలో లేకపోతే వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి హాస్పిటల్‌కు మార్చడం మంచిది.

అంబులెన్స్ వచ్చేలోపల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పేషెంట్‌ను పక్కకు తిప్ప పడుకోపెట్టాలి.

నోటిలో నుంచి నురగ బటయకు వచ్చేటట్లు అయితే ఊపిరితిత్తులకు వెళ్లకుండా ఉండడానికి పక్కకు తిప్ప పడుకోబెట్టడం మంచిది.

- అలాగే పేషెంట్‌కి తాగడానికి నీరు, ద్రవాలు గాని ఇవ్వకూడదు.
- అతను వేసుకున్న బట్టలు, బెల్టులు వదులు చేయాలి.

పేషెంట్‌కు ఫిట్స్ వస్తే ఆపడానికి కాళ్ళు, చేతులు పట్టుకోవడం చేయరాదు. అలా చేయడం వల్ల కాళ్ళు, చేతులు ఫ్రాక్చర్ అయ్యే అవకాశం ఉంటుంది.ఫిట్స్ వచ్చిన వ్యక్తికి చేతిలో తాళాలు పెట్టడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదు.

- అలాగే పేషెంట్‌కు కాళ్ళు, చేతుల నుంచి రక్తం వస్తున్నట్లయితే దానిపై పొడిగుడ్డ పెట్టి గుండె ఎక్కువ ఎత్తులో ఉంచాలి.

ఎప్పుడు హాస్పిటల్‌కి తీసుకెళ్లాలి..

వాంతులు ఒకటి కంటే ఎక్కువ అయినా, దెబ్బ తగిలిన పది నిమిషాల కన్నా ఎక్కువ సేపు తెలివి లేకపోయినా, చెవిలో నుంచి గాని, ముక్కులో నుంచి గాని రక్తం కారడం, కాళ్ళు, చేతులు పట్టు తగ్గడం, కళ్లు తిరగడం, కళ్లు మసకగా ఉండడం జరిగినా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. పరీక్షలు చేయించుకుని స్కానింగ్ తీయించుకోవడం మంచిది.

ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- హెల్మెట్ తప్పకుండా ధరించాలి
- కారు సీటు బెల్టు పెట్టుకోవాలి.
- మోటార్ సైకిల్‌పై ముగ్గురు ప్రయాణించకూడదు.
- అతి వేగంగా, మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

వైద్యులను సత్కరిస్తున్న జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి

డాక్టర్ల సేవలు వెలకట్టలేనివి : కలెక్టర్

ప్రజాశక్తి - కాళ్ల

కరోనా సమయంలో వైద్యులు చేసిన సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. పెదమిరం రాధాకృష్ణ కన్వెన్షన్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఫ్యామిలీ మీట్‌ను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం ముఖ్యమని, ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచి బయటకు తీసుకొచ్చి ప్రాణాలు కాపాడగలిగేది ఒక్క డాక్టరు మాత్రమేనని తెలిపారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసే డాక్టర్లకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్స్ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్య సేవలందిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున 50 సంవత్సరాలు వైద్య సేవలందించిన 75 సంవత్సరాలు దాటిన డాక్టర్స్ 25 మందిని వారి కుటుంబ సభ్యుల మధ్య జిల్లా కలెక్టరు ఘనంగా సత్కరించారు. వారి యోగ క్షేమాలు, సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున జిల్లా కలెక్టరును సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు, ఐఎంఎ ప్రెసిడెంట్ జి.బాలకృష్ణ, కార్యదర్శి ఎన్.శంకర్‌కుమార్ వర్మ, కల్చర్ కమిటీ ఛైర్మన్ ముదునూరి.గోపాల కృష్ణంరాజు పాల్గొన్నారు.

మన కైకలూరులో మెడికేర్ హాస్పటల్ నందు ప్రతిరోజు అందుబాటులో ఉండే డాక్టర్లు
HAPPY DOCTORS' DAY
నాగరాజు బండారు
ఫౌండర్ ఆఫ్ మెడికేర్
మెడికేర్ హాస్పటల్స్ కైకలూరు
విజయలక్ష్మి థియేటర్ ప్రక్క వీధిలో, కైకలూరు
Ph : 08677-224377 9346113364
24/7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును.
పాయిజన్ కేసులు మా ప్రత్యేకత
యాక్సిడెంట్, ట్రామా కేసులు చూడబడును.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
నిత్యం ప్రజల కొరకు ప్రజా శ్రేయస్సు కోరుతూ, రేయింబవళ్ళు శ్రమిస్తున్న మండల వైద్యులకు, వైద్యాధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పట్టపు శ్రీనివాసరావు
పట్టపు నరేష్
పెదకొమిర్రు, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
రామిశెట్టి సత్యనారాయణ
ఎం.పి.పి., ముదినేపల్లి మండలం

ఉద్యోగ విరమణ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి - భీమడోలు

1998 డిఎస్‌సిలో ఉత్తీర్ణత, 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో సూరప్పగూడెంలో ఉపాధ్యాయునిగా నియామకం. ఆ తరువాత పాఠశాలకు సెలవులు. పాఠశాలలు పున:ప్రారంభమైన సందర్భంగా ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న సూరప్పగూడెం నుంచి గుండుగొలను ఎంపిపి పాఠశాలకు బదిలీ.. ఆ వెంటనే ఎంఇఒ ఆదేశాల మేరకు అదే గ్రామంలోని వేరొక పాఠశాలకు డిప్యూటేషన్‌పై మరొక బదిలీ.. అక్కడ ఉద్యోగంలో చేరిన కొన్నిరోజులకే ఉద్యోగ విరమణ. ఈ సంఘటనలన్నీ కేవలం మూడు నెలల వ్యవధిలో చోటు చేసుకున్నాయి. గుండుగొలను సిఎస్‌ఐ పాఠశాలలో (ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో) ఉపాధ్యాయునిగా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేసిన రాచమళ్ల కృష్ణమోహన్ ఉదంతమిది. పాఠశాలలో సహ ఉపాధ్యాయులు ఎం.రమేష్, ఎ.శాంతకుమారి ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేస్తున్న కృష్ణమోహన్‌కు వీడ్కోలు, ఆ వెంటనే పాఠశాల తల్లిదండ్రుల కమిటీతో పాఠశాల అభ్యున్నతిపై చర్చ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీతో పాటు గ్రామ సచివాలయాల కన్వీనర్ జి.మురళి, విశ్రాంత ఉపాధ్యాయురాలు వేదమణి పాల్గొన్నారు. కార్యక్రమం అంతా పూర్తయిన తర్వాత సన్మాన గ్రహీత కృష్ణమోహన్ మాట్లాడుతూ తన ఉద్యోగం మూనాళ్ల ముచ్చటగా సాగిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచితే తాను మరొక మారు ఉద్యోగంలో కొనసాగే అవకాశం ఉండేదని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.


కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న సహ ఉపాధ్యాయులు, ప్రముఖులు

నగదు, నిత్యావసర సరుకులు అందిస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని ఎపిగుంట గ్రామంలో గ్యాస్ బండ లీకై జరిగిన ప్రమాదంలో బొక్కా గంగరాజుకు చెందిన తాటాకిల్లు దగ్ధం కావడంతో కుటుంబీకులు నిరాశ్రయులయ్యారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి నిత్యావసర వస్తువులతో పాటు రూ.8,500 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాధనాల బూసిబాబు, కె.రాంబాబు, కోరకొండ వెంకటభద్రం, ఇస్తిన వీరబాబు, కె.రాజా, సంక్రాంతి సతీష్, వీరంకి నాగు, గెద్దల శ్రీను, కంకిపాటి బాబి, కోరుకొండ ఆంజనేయులు, బచ్చల వెంకటేశ్వరరావు, తాటికొండ వెంకటేశ్వరరావు, కె.వాసు, పెద్ద బాజీ సాహెబ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆళ్ల నాని

అంకితభావంతో సేవలందించాలి

సచివాలయ సిబ్బందికి సూచించిన ఎంఎల్‌ఎ ఆళ్ల నాని

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సంకల్పాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో అంకితభావంతో పనిచేయాలని సచివాలయ సిబ్బందికి ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రొహిబిషన్ ప్రకటించి శుక్రవారంతో ఏడాది పూర్తయిన సందర్భంగా ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ సిబ్బంది ఎంఎల్‌ఎ ఆళ్ల నానిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆళ్ల నాని చేతులమీదుగా సచివాలయ సిబ్బంది కేక్ కట్ చేయించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందించాలనే తపనతో సిఎం జగన్ ఒకేసారి 1,30,000 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను భర్తీ చేశారన్నారు. సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలు వారి సమస్యలపై దూర ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రసక్తి లేకుండా నేరుగా వారి గ్రామాల్లోనే పథకాలు అందించేవిధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన విధుల నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేసి తద్వారా ప్రజల మన్ననలను పొందడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్ జి.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఎన్.రాధా, అడిషనల్ కమిషనర్ బాపిరాజు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ ఆనర్స్ విధానంతో సత్ఫలితాలు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రధాన ఆచార్యులు

ప్రజాశక్తి - భీమడోలు

విద్యతో పాటు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిగ్రీ ఆనర్స్ విధానం సత్ఫలితాలను ఇస్తుందని భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు బొమ్ము రవికుమార్ తెలిపారు. కళాశాలలో 2021వ సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల డిగ్రీ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న 35 మంది విద్యార్థులు ఆరు నెలల ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విజయవాడలోనే ఒక ప్రయివేట్ సంస్థలో శిక్షణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు కాలేజీ యాజమాన్యం వీరిని అనుమతించింది. దీనికి హాజరైన వారిలో ఐదుగురికి క్యాడ్బరీస్ మిల్క్ డైరీ కంపెనీవారు సంవత్సరానికి రూ.2.10లక్షల, వేతనంతో ఉద్యోగాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మిగిలిన 30 మంది వివిధ ఇతర కంపెనీల వారు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు సాధించే అవకాశాలు ఉన్నాయని కళాశాల ప్రధానాచార్యులు తెలిపారు. ఈ మేరకు కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు కళాశాలకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంఎల్‌ఎ తలారి

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల కాపు కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు, పార్టీ కన్వీనర్లు, జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, వాలంటీర్లు, మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారన్నారు. వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి వెన్నెముక వారని, అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించాలని చెప్పారు.

కొల్లేరులో కరెంట్ కష్టాలు ఉండవు : ఎంఎల్‌ఎ కొఠారు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు రూరల్ మండలంలోని గుడివాకలంక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాకలంకలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుతో కొల్లేరు ప్రాంతంలో కరెంట్ కష్టాలు శాశ్వతంగా తొలగనున్నాయని తెలిపారు. ఏలూరు రూరల్ మండలం అభివృద్ధికి తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి నీరు, ఉపాధి, విద్య, రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ, మొదలు సామాజిక ఆర్థిక ప్రగతితో ఏలూరు రూరల్ మండలం ముం దుకి దూసుకెళ్తుందన్నారు. మరింత మంచి పరిపాలన అందిం చే దిశగా ఇటీవల ఏలూరు రూరల్ మండలాన్ని ప్రత్యేక రెవె న్యూ మండలంగా గుర్తించినట్లు తెలిపారు. కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌తో ఇక్కడ గృహావసర కరెంట్ కష్టాలు తీరడమే కాక, జనరేటర్లపై ఆధార పడకుండా నీరు సమృద్ధిగా తిరుగాడి ఆక్వా రంగానికి కూడా మంచి ఊతం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జయమంగళ రామారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ అబ్బయ్యచౌదరి

మాజీ ఎంపిటిసికి టిడిపి నేత పరామర్శ

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని ప్రగడపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి మాజీ సభ్యులు చాపర్ల వెంకటాచలం కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు శుక్రవారం చాపర్ల వెంకటాచలం నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ప్రగడపల్లి పంచాయతీ సర్పంచి కలుం బాపిరాజు ఉన్నారు.

ఆర్‌బికె వద్ద జాబితా చూపిస్తున్న అధికారులు

ఆర్‌బికెల వద్ద ముసాయిదా జాబితా

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని జిల్లెల్లగూడెం, ప్రగడపల్లి, ఎల్‌ఎన్‌డిపేట, వింజరం గ్రామాలకు 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి డాక్టర్ వైఎస్‌ఆర్ ఉచిత పంట బీమా పథకం కింద పత్తి సాగు చేసిన 205 రైతులకు సంబంధించిన 292 ఎకరాలకు రూ.4,09,227 ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాల వద్ద, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద సామాజిక తనిఖీల కోసం ప్రదర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు తెలిపారు. 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పత్తి సాగు చేసిన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో పరిశీలించుకుని ఏమైన అభ్యంతరాలు ఉంటే జులై మూడో తేదీ లోపు గ్రీవెన్స్ సంబంధిత రైతు భరోసా కేంద్రంలో సమర్పించాలని రైతులకు తెలిపారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో సిబ్బందికి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కౌలు రైతు కార్డు కోసం, పిఎం కిసాన్ ఇకెవైసి కోసం, రైతు భరోసా పొందుతూ మరణించిన రైతు కుటుంబీకులు మ్యూటేషన్స్, డెత్, ఎఫ్‌ఎంసి సంబంధిత ధ్రువపత్రాలను అందించి జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన వారు ఆయా కార్డులను పొందే విధంగా రైతులకు తెలియజేయాలని ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి పి.ధీరాజ్ లక్ష్మణ్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

టోల్‌ప్లాజా వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలో గత నాలుగు రోజులుగా జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉంగుటూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం ఏలూరు శంకర నేత్రాలయం ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైవే సిబ్బందితో పాటు వాహనదారులు కూడా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొందరికి కంటి శస్త్రచికిత్సలు అవసరం ఉన్నట్లుగా వైద్యులు గుర్తించి వారిని ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో టోల్‌ప్లాజా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల తవ్వకాలను నిలిపివేయరూ..!

తహశీల్దార్‌ను వేడుకున్న కానుకొల్లు గ్రామస్తులు

ప్రజాశక్తి - మండవల్లి

తాగునీటి వనరులు పాడైపోయేలా అనుమతులు లేకుండా చేపట్టిన చెరువుల తవ్వకాలను నిలుపుదల చేసి ఆదుకోవాలని కానుకొల్లు గ్రామస్తులు శుక్రవారం తహశీల్దార్ రాజకుమార్‌ను వేడుకున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వారి గోడును విన్నవించుకున్నారు. కానుకొల్లు కాలనీ ఆనుకొని ఉన్న పంట పొలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులు తవ్వేందుకు గ్రామానికి చెందిన సత్యనారాయణ సిద్ధపడ్డాడన్నారు. చెరువులు తవ్వితే గ్రామంలోని తాగునీటి బావులు కలుషితమైపోతాయని, గ్రామం ముంపు బారిన పడుతుందని, సత్యనారాయణకు తెలిపినా ఆయన పట్టించుకోలేదని గ్రామస్తులు తహశీల్దార్‌కు చెప్పారు. ఇప్పటికే గ్రామంలో రెండు మంచినీటి బావులు పాడైపోయాయని మిగిలిన ఈ ఒక్క బావిలోని నీరు పాడైపోతే తాగేందుకు తాగునీరు లేక నానా అవస్థలు పడాల్సి వస్తుందని, గ్రామం ముంపు బారిన పడే ప్రమాదం ఉందని, ప్రజా దర్బారులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అర్జీని కూడా ఇచ్చామని తెలిపారు. గతంలో ఇదే పొలాలను చెరువులుగా తవ్వుతుంటే సత్యనారాయణ తమకు అండగా ఉండి చెరువుల తవ్వకాలను నిలుపుదల చేయించారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పుడు ఆయనే ఈ పొలాన్ని కొనుగోలు చేసి చెరువుల తవ్వుతున్నారని వివరించారు. గురువారం తవ్వకాలు చేపట్టగా అడ్డుకున్నామని, కేసులు బనాయిస్తామని పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయారు. విచారణ చేపట్టి తాగునీటి వనరులు పాడవకుండా గ్రామం ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకొని కానుకొల్లు కాలనీ వాసులను కాపాడాలని వారు ఆయనను వేడుకున్నారు. అనంతరం ఆయనకు చెరువుల తవ్వకాల నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీని అందించారు. ప్రస్తుతం చెరువుల తవ్వకాలకు అనుమతులు లేవని పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తే తన దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ చెప్పారని కాలనీవాసులు తెలిపారు.



బాలికలతో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి

కస్తూరిబా బాలికల పాఠశాలను పరిశీలించిన హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను హైకోర్టు జడ్జి రాధాకృష్ణ కృపాసాగర్ శుక్రవారం పరిశీలించారు. బాలికలకు అందిస్తున్న ఆహారం, విద్య విషయాలపై నిర్వాహకుల నుండి సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి దీపాలు వెలిగించండి

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణంలో వీధి దీపాలు వెలగక పలుచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పలువురు వార్డు కౌన్సిలర్లు పాలకవర్గ సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ పర్యవేక్షణలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు పట్టణంలో వీధి దీపాల సమస్యను ప్రస్తావించారు. అలాగే ఐదో వార్డ్ కౌన్సిలర్ కె.రామలక్ష్మి మాట్లాడుతూ తన వార్డులో డ్రెయినేజీ సమస్య అధికంగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. మరో కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య సమస్య లేకుండా పనులు చేపట్టాలని కోరారు. మరో కౌన్సిలర్ సంకు సురేష్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో ఉన్న బాట గంగానమ్మ గుడి లే అవుట్ కాలనీలో వీధి దీపాలు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వాపోయారు. పట్టణంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లో కేటాయించిన వీధి దీపాలను తన వార్డు ప్రజల సమస్య పరిష్కరించడానికి కేటాయించాలని ఇతర కౌన్సిలర్లను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పలువురు కౌన్సిలర్లు తమ వార్డుకు కేటాయించిన వీధి దీపాలను బాట గంగానమ్మ లే అవుట్ కాలనీకి ఇచ్చేందుకు సమ్మతించారు.

పాలకవర్గ సమావేశం

అలాగే ఎజెండాలో పొందుపరిచిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తీర్మానించారు. స్థానిక శ్రీనివాసపురం రోడ్డులో ఉన్న రోడ్డు మార్జిన్ ఆక్రమణలను తొలగించే చర్యలు వాయిదా వేయాలని వైస్ ఛైర్మన్ కంచర్ల వాసవి రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బాధితునికి మందులు అందిస్తున్న సుధాకర్

అనారోగ్య బాధితునికి వాకర్స్ క్లబ్ సాయం

ప్రజాశక్తి - పాలకొల్లు

తోపుడు బండిపై టిఫిన్ అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునే పాలకొల్లు పట్టణం 22వ వార్డుకు చెందిన మురాల దుర్గాప్రసాద్ గుండె జబ్బు బారిన పడ్డాడు. దీంతో మందులు కొనుగోలు చేయడం అతనికి భారంగా మారింది. విషయాన్ని అతని స్నేహితులు వాకర్స్ క్లబ్ దృష్టికి తీసుకురావడంతో క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ అతనికి రూ.ఆరు వేల విలువైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమా శంకరరావు, ఉపాధ్యక్షులు బసవరాజు, సలాది రామచంద్రరావు, ధనాని శ్రీరామమూర్తి, తులా రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

రమావతికి కర్నాటకలో ఘన సత్కారం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లో జరిగిన తెలుగు, కన్నడ కవితా గోష్టిలో తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ సాహిత్య వేత్త కొల్లి రమావతిని ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక, మైసూర్ సాహిత్య దాసోహ, హొయసల కన్న సంఘం, సవిగన్నడ పత్రిక బళగ, మైసూర్ కన్నడ పరిషత్ సౌజన్యంతో తెలుగు, కన్నడ సాహిత్య, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కర్ణాటక రాష్ట్రం మైసూరులో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ హాలులో నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు కన్నడ కవితా గోష్టి అత్యంత వైభవంగా జరిగింది. ప్రపంచ సాహిత్య అకాడమీ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రముఖ కవయిత్రి మోటివేషన్ స్పీకర్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభాశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది తెలుగు, కన్నడ కవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కత్తిమండ ప్రతాప్, సిబికే, పాంచజన్య, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ వాసుదేవ్, అవినాష్, శ్రీశ్రీ కళావేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సత్కారం పొందుతున్న రమావతి

సచివాలయాన్ని సందర్శించిన సిరికల్యాణి

మాట్లాడుతున్న స్పెషల్ కమిషనర్ డాక్టర్ సిరికల్యాణి

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రభుత్వ, ప్రయివేటు భూముల వివరాలు పారదర్శకంగా గుర్తించేందుకు జగనన్న భూ రక్ష పథకం ఉద్దేశమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ సిరి కల్యాణి అన్నారు. మండలంలోని శేరే పాలెంలోని సచివాలయాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. ప్రయివేట్ భూములకు పత్రాలు అందించడం, ప్రభుత్వ భూముల గుర్తింపు, తదితర విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆమెతో పాటు జిల్లా గ్రామపంచాయతీ అధికారి జివికె.మల్లికార్జునరావు, సర్వే శాఖ ఎడి జాషువా, తహశీల్దార్ జి.అనితకుమారి, ఇఒపిఆర్‌డి నవీన్‌కిరణ్, పంచాయతీ కార్యదర్శి జయరాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

డ్రెయిన్ల నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఎట్టకేలకు ముదినేపల్లి సెంటర్‌లో డ్రెయిన్ల నిర్మాణ పనులు తిరిగి మొదలయ్యాయి. గత కొన్ని నెలల క్రితం అసంపూర్తిగా వదిలేసిన డ్రెయిన్ల నిర్మాణ పనులు కాంట్రాక్టర్ తిరిగి ప్రారంభించాడు. డ్రెయిన్ల నిర్మాణం...అస్తవ్యస్తం అనే శీర్షికతో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలియచేస్తూ జూన్ 26వ తేదీ సోమవారం ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ వార్తతో స్పందించిన నేషనల్ హైవే అధికారుల ఆదేశాలతో సదరు కాంట్రాక్టర్ శుక్రవారం పొక్లెయిన్‌తో డ్రెయిన్ల నిర్మాణ పనులు మొదలుపెట్టారు. స్థానిక ఎస్‌బిఐ ఎటిఎం దగ్గర నుంచి అసంపూర్తిగా, మధ్యలో నిలిచిపోయిన డ్రెయిన్ల నిర్మాణ పనులను తిరిగి చేపట్టడం మొదలుపెట్టాడు.

మట్టి తీస్తున్న పొక్లెయిన్

మార్పు కోసం జనసేన పోరు

యువజన శ్రామిక రైతు పేరుతో మోసగించిన వైసిపి ప్రభుత్వం
ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు
అధికారంలోకొస్తే తుందుర్రు ఫుడ్‌పార్క్ కేసులు ఎత్తేస్తాం
భీమవరం సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - భీమవరం/ భీమవరం రూరల్

మార్పు కోసం జనసేన పోరాడుతుందని, దానికోసమే జనసేన ఆవిర్భవించిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తెలుగు జాతికి పోరాట స్ఫూర్తిని నింపిన అల్లూరి సీతారామరాజు, 56 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు, భారతీయులందరినీ ఒకరిగా చూసిన బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో జనసేన ముందుకు సాగుతుందన్నారు. తూర్పు గోదావరి జిల్లా అన్నవరంలో ప్రారంభమైన తొలి విడత వారాహి విజయ యాత్ర భీమవరంలో ముగిసింది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో భద్రత కోసం, ఉపాధి కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎంతో మంది యువతీ యువకుల్లో ప్రతిభా పాటవాలు దాగి ఉన్నాయని, వాటిని బయటకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించడంలేదని చెప్పారు. ఇక్కడి నుంచి మేధావులు తరలిపోతున్నారన్నారు. దీనిపై ప్రతిఒక్కరూ ఆలోచించాలని కోరారు. కులాల చిచ్చుపెట్టి పబ్బం గడుపుతున్నారన్నారు. అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టిన నువ్వు క్లాస్‌వార్ అనడం సిగ్గుచేటన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి గీత కార్మికుల ఉపాధికి దెబ్బతీశారన్నారు. మద్యపానం నిషేధం పేరుతో రూ.లక్ష కోట్లు వైసిపి ఆర్జించిందన్నారు. బిసి కులాలు ఉప కులాలు అభివృద్ధి చెందాలన్నారు. కాలువలో పూడికతీత, లాకుల మరమ్మతులు, చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, పంట విరామాలు ప్రకటిస్తున్నారని అడుగుతుంటే తిరిగి కేసులు పెడుతున్నారని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు ఎనిమిది సార్లు పెంచారని, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచారని పేర్కొన్నారు. జే ట్యాక్స్ పేరుతో రొయ్యల మేతల ధరలు పెంచారని విమర్శించారు. ఇక్కడి ఎంఎల్ఎ తనకు

అభివాదం చేస్తున్న పవన్‌కళ్యాణ్

భీమవరం గురించి తెలియదన్నారని, ఇక్కడ డంపింగ్ యార్డ్ ఎక్కడ ఉందో ఎంఎల్ఎకు తెలుసా అని ప్రశ్నించారు. 50 పడకల ఆసుపత్రిని అభివృద్ధి చేయలేదన్నారు. 80 ఎకరాల ఇళ్ల స్థలాల పేరుతో కోట్ల డబ్బు దోచేశారని ఆరోపించారు. భీమవరంలో ఫ్లయ్ ఓవర్‌లు, వంతెనలు కట్టలేకపోతున్నారని విమర్శించారు.

తుందుర్రు ఆక్వా ఫుడ్‌పార్క్ కేసులు ఎత్తేస్తాం

గతంలో జరిగిన తుందుర్రు ఆక్వా ఫుట్‌పార్క్ వ్యతిరేక ఉద్యమంలో పెట్టిన అక్రమ కేసులు జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎత్తివేస్తానని పవన్‌కళ్యాణ్ చెప్పారు. గతంలో తుందుర్రు ఫ్యాక్టరీ విషయంలో బాధ్యతగా మాట్లాడానని పేర్కొన్నారు. పరిశ్రమలు రావాలి ఉపాధి అవకాశాలు పెరగాలి కానీ కాలుష్యం తగ్గాలని భావించమన్నారు. అయితే గతంలో ఫ్యాక్టరీని సముద్ర గర్భంలో కలిపేస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోలేదని విమర్శించారు.

పట్టణంలో పవన్ ర్యాలీ

భీమవరం :భీమవరం పట్టణంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ భారీ ర్యాలీ చేశారు. నిర్మలదేవి ఫంక్షన్ హాలు నుంచి అంబేద్కర్ సెంటర్ సభ ప్రాంగణం వరకు ర్యాలీ చేపట్టారు. దారి పొడవునా అడుగడుగునా పవన్ అభిమానులకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. సుమారు గంట పాటు ర్యాలీ సాగింది. అభిమానులు భారీగా తరలిరావడంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది.

ముగిసిన తొలి విడత వారాహి విజయాత్ర

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేపట్టిన తొలి విడత వారాహి విజయ యాత్ర భీమవరంలో ముగిసింది. తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో జూన్ 14న చేపట్టిన వారాహి విజయ యాత్ర 26న నరసాపురం వద్ద జిల్లాలో ప్రవేశించింది. అక్కడ బహిరంగ సభ ముగించుకుని అదే రోజు రాత్రి భీమవరం చేరింది. ఐదు రోజుల పాటు పవన్ భీమవరంలోనే ఉండి వివిధ కుల సంఘాలు, నియోజకవర్గ స్థాయి జనసేన ముఖ్య నాయకులతో సమావేశమై రాజకీయ అంశాలపై చర్చించారు. వారాహి విజయ యాత్ర ముగింపులో భాగంగా అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ ప్రసంగించి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

ట్రాఫిక్ ఆంక్షలతో ప్రయాణికుల ఇబ్బందులు

పవన్ బహిరంగ సభ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అంబేద్కర్ సెంటర్ నాలుగు రోడ్లలో వెళ్లే వాహనాలను వివిధ రహదారుల గుండా మళ్లించేందుకు ముందుగానే చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మధ్యాహ్నం నుంచి అంబేద్కర్ సెంటర్‌ను పోలీసులు వారి ఆధీనంలోకి తీసుకొని బ్లాక్ చేశారు. అన్ని రోడ్లలో చెక్ పోస్టు పెట్టి వాహనాలను వేరే ప్రాంతాల గుండా మళ్లించారు. అయితే బహిరంగ సభకు సమయం ఉన్నప్పటికీ ముందు నుంచే వాహనాలను నిలుపుదల చేయడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ సభకు వాహనాలు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ట్రాఫిక్‌కు పూర్తి అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మధ్యాహ్నం నుంచి పాఠశాలలకు సెలవు

పవన్ బహిరంగ సభ నేపథ్యంలో పోలీస్ శాఖ ట్రాఫిక్ ఆంక్షలు విధించిన సందర్భంలో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు మధ్యాహ్నం నుంచి సెలవు ప్రకటించారు. విద్య శాఖ నుంచి పాఠశాలలకు సంబంధించి సెలవు ఇవ్వాలని ఆదేశాలు లేనప్పటికీ ఆయా పాఠశాలల్లో సెలవు ప్రకటించడం జరిగింది. ట్రాఫిక్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు మధ్యాహ్నం నుంచి పాఠశాల నుంచి తిరుగుముఖం పట్టారు.

---

24 వరకు 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - భీమడోలు

జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెల 24వ తేదీ వరకూ కొనసాగుతుందని మండల పరిషత్ ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఎ పథక సంచాలకులు ఆర్.విజయ రాజు తెలిపారు. తహశీల్దార్ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలోని టీం జులై 1 న దుద్దేపూడి, నాలుగో తేదీన ఆగడాలలంక, ఆరో తేదీన భీమడోలు గ్రామ సచివాలయం-2, 11వ గుండుగొలను గ్రామ సచివాలయం-3, 13వ తేదీన సూరప్పగూడెం, 18వ తేదీన గుండు గొలను గ్రామ సచివాలయం నెంబర్ -1, 20వ తేదీన పూళ్ల గ్రామ సచివాలయం నెంబర్-2, 22వ తేదీన అంబర పేట, 24వ తేదీన చెట్టున్నపాడు గ్రామ సచివాలయాల వద్ద క్యాంపులను నిర్వహిస్తుందని తెలిపారు. ఎంపిడిఒ సిహెచ్ పద్మావతి దేవి ఆధ్వర్యంలోని టీము జూలై మూడో తేదీన కొరుకొల్లు, 5వ తేదీన భీమడోలు గ్రామ సచివాలయం నెంబర్-1, ఏడవ తేదీన పూళ్ల గ్రామ సచివాలయం నెంబర్ -1, పదవ తేదీన గుండుగొలను గ్రామ సచివాలయం నెంబర్ -2, 12వ తేదీన పొలసానిపల్లి, 15వ తేదీన భీమడోలు గ్రామ సచివాలయం నెంబర్ - 3, 17వ తేదీన కురెళ్లగూడెం, 21వ తేదీన పూళ్ల గ్రామ సచివాలయం నెంబర్ -3 వద్ద జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తారన్నారు. క్యాంపులకు అనుబంధంగా ఆరోగ్య శిబిరాలు కొనసాగుతాయని వివరించారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ట్యాంకర్, టాటాఏస్ వాహనం ఢీ కొని ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలైన ఘటన శుక్రవారం జీలుగుమిల్లి సిటిఆర్‌ఐ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జీలుగుమిల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు జగదీష్, అజయ్, సాయి టాటాఏస్ వాహనంలో పని నిమిత్తం జాతీయ రహదారిపై వెళ్తూ ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ని ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వారిని 108లో జంగారెడ్డిగూడెంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వారిని సాయిస్ఫూర్తి ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

అప్పు తీర్చమంటే కర్రలతో దాడి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

దేవరకుంట గ్రామంలో మూడేళ్లగా చెల్లించాల్సిన అప్పుకు సంబంధించి డబ్బు అడిగినందుకు వేముల శ్రీనివాసరావు కర్రలతో తన భర్త అచ్చి చిట్టియ్యపై దాడి చేసినట్లు బాధితుని భార్య వాణి ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వారు అందించిన సమాచారంతో 108 అంబులెన్స్‌లోచిట్టియ్యను ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లారీని నిర్లక్ష్యంగా నిలిపారని కేసు

నూజివీడు రూరల్ :మర్రపూడి గ్రామం వద్ద ఈనెల 30 న ఆగి ఉన్న లారీని పాల వ్యాను ఢీ కొట్టిన ఘటనలో ముక్కా సందీప్ అనే వ్యక్తి గాయాలపాలైనట్లు రూరల్ ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితు డు సిగ్నల్స్ వేయకుండా బాధ్యతారహితంగా వాహనం నిలిపా రని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

భీమడోలు :సూర్యారావుపేట ఆవాస ప్రాంతం వద్ద గల బహిరంగ ప్రదేశంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై భీమడోలు ఎస్ఐ చావా సురేష్ శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.5,065 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్ :నూజివీడు మండలం సీతారాంపురం గ్రామంలో బారోతు రమేష్ తన భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రావడం లేదనే మనస్తాపంతో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అతడి కుటుంబ సభ్యులు నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందటంతో కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి - పోలవరం

కొత్త పట్టిసీమ సమీపంలో గత సంవత్సరం నిర్వహించిన కొవ్వాడ కాలువ, మంగపతి బోధి పూడికతీత పనులపై వచ్చిన ఫిర్యాదులపై పశ్చిమ డెల్టా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దక్షిణమూర్తి (ఎంక్వైరి ఆఫీసర్) శుక్రవారం విచారణ చేపట్టారు. గత సంవత్సరం అక్కడ జరిగిన పనులను, ఈ సంవత్సరం జరిగిన పనులను కొవ్వాడ రిజర్వాయర్ డిఇ ఎం.రాంబాబు, ఎఇలు రాహుల్ భాస్కర్, కొండలరావులతో కలిసి దక్షిణమూర్తి క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక రైతులను విచారించారు. పిటిషన్ దారులు పెట్టిన ఫిర్యాదుపై అధికారులు రెండు పర్యాయాలు వచ్చి విచారణ జరిపినా పిటిషన్ దారులు ఎందుకు హాజరు కాలేదని ఆయకట్టు రైతులు ప్రశ్నించారు. కొవ్వాడ కాలువలో కాజ్వే నిర్మాణం చేపట్టాలని, మంగపతి కాలువకు నీటి సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని ఎంక్వైరీ ఆఫీసర్ దక్షిణామూర్తిని, కొవ్వాడ రిజర్వాయర్ డిఇ ఎం.రాంబాబుని రైతులు కోరారు.

బకాయిలు చెల్లించాలని వినతి

కుక్కునూరు :తునికాకు సేకరించిన కార్మికులకు కోత డబ్బులు, పెండింగ్ బోనస్ వెంటనే చెల్లించాలని ఎంఎల్ ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్‌కె గౌస్ డిమాండ్ చేశారు. శు క్రవారం ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తునికాకు కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరుతూ స్థానిక అటవీ శాఖ డిఆర్ఒ కేసరికి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ పార్టీ నాయకులు ముత్యాలరావు, సత్యనారాయణ, లక్ష్మయ్య వేలేరుపాడు, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండల కార్యదర్శులు చంద్రావు, మడకం. మల్లేష్, వీరాస్వామి, కట్టం రాంబాబు, రంగమ్మ విజయ పాల్గొన్నారు.

బేటిబచావో-బేటి పడావోపై అవగాహన

భీమడోలు :ఐసిడిఎస్ మిషన్ శక్తి ఆధ్వర్యంలో చేపట్టిన 'బేటి బచావో - బేటి పడావో' కార్యక్రమం పట్ల అవగాహన కల్పించుకోవాలని ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ సిడిపిఒ కె.విజయలక్ష్మి కోరారు. గుండుగొలను గ్రామంలోని కోడ్ నెంబర్ 23 అంగన్‌వాడి కేంద్రం వేదికగా అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఒ గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌తో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే ఇబ్బందులను వివరించారు. బాలికల అక్రమ రవాణా పట్ల అవగాహన కల్పించారు. అనంతరం సిడిపిఒ ఆధ్వర్యంలో గుండుగొలను పురవీధుల్లో అంగన్‌వాడి కార్యకర్తలు, కిశోరబాలికలు, ఇతర ప్రముఖులు భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించారు.

'దళితులు మేల్కోనాలి'

జంగారెడ్డిగూడెం :రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న దాడులు, వివక్షతపై దళితులు మేల్కొనాలని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రోటరీ క్లబ్‌లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బొగ్గవరపు బాబూరావు అధ్యక్షతన డా.బిఆర్ అంబేద్కర్ ఆలోచన అవగాహన సభ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహాసేన జాతీయ ప్రధాన కార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, ప్రియదర్శిని అధినేత అలుగు ఆనంద శేఖర్ పాల్గొన్నారు.

గ్రామసభ నిర్వహణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - మండవల్లి

సక్రమ నిర్వహణ ద్వారానే ప్రజలకు జవాబు దారితనంతో పాటు పాలనలో పారదర్శకత సాధ్యపడుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు స్పష్టం చేశారు. అయ్యవారి రుద్రవరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణపై శు క్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఓటర్లందరూ గ్రామ సభకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బోనం శేషగిరి, ఉపసర్పంచి ఇంటి నాగరాజు, గ్రామ ప్రముఖులు మల్లికార్జునరావు, ఇంటి విజయ్ వర్మ, సిహెచ్ వెంకట నాగ కళ్యాణి పాల్గొన్నారు.గ్రామ సభకు హాజరై ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవడం ద్వారానే గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. జూలై 1 నుండి నిర్వహించే గ్రామ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని 29 శాఖల పని తీరుపై చర్చించి అవసరమైన నిర్ణయాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చు ఆయన తెలిపారు.

వెంకటేశ్వరరావుకు సత్కారం

ఏలూరు :డిఆర్‌డిఎ సంస్థలో దఫేదారుగా 39 సంవత్సరాలు పనిచేసిన జాగర్లమూడి వెంకటేశ్వరరావు శు క్రవారం పదవీ విరమణ సందర్భంగా డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయరాజు వెంకటేశ్వరరావును పుష్పగుచ్ఛం, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వట్లూరు టిటిడిసిలో డిఆర్‌డిఎ పిడి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి విజయరాజు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు అందించిన సేవలు ప్రసంశనీయమన్నారు. అధికారులకు అందుబాటులో ఉండి సమయాన్ని క్రమశిక్షణతో పాటించి ఎంతోమంది అధికారుల వద్ద మన్ననలు పొందాడని అన్నారు. వెంకటేశ్వరరావు సహోద్యోగులు విధినిర్వహణలో ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిడి తెలిపారు.

విపత్తుల సమయంలో సమయస్ఫూర్తి అవసరం

ఆచంట: ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాల సమయంలో సమయ స్ఫూర్తితో వ్యవహరించాలని 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండర్ పింటు నంది తెలిపారు. మనల్ని మనం రక్షించుకోవడంతో పాటు, ఇతరులను ఏవిధంగా రక్షించాలో వివరిస్తూ కోడేరులో జాతీయ విపత్తులు నిర్వహణ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉండే కొబ్బరికాయలు, అరటి బొంతలు, ఖాళీ వాటర్ బాటిల్స్‌తో లైఫ్ జాకెట్స్ ఏ విధంగా తయారు చేయాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్‌బి సుబ్రహ్మణ్యం, విఆర్‌ఒలు నాగేశ్వరరావు, డిఎన్‌వి చలం పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహనా ర్యాలీ

గణపవరం: పిప్పర పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం కుష్టుపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సహాయకులు నామాలరాజు మాట్లాడుతూ జులై 16 వరకూ కుష్టుపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింట సర్వే నిర్వహించి శరీరంపై రంగు మారి మచ్చలు ఏర్పడి స్పర్శ కోల్పోతే వెంటనే వైద్యుని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి కోటనాగేశ్వరరావు, ఎంపిటిసి జంపన పద్మావతి, రమేషరాజు, కార్యదర్శి ఆర్‌డి రామారావు. ఎఎన్‌ఎం శివకుమారి పాల్గొన్నారు.

పాలకోడేరు: కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే చికిత్స ప్రారంభిస్తే నివారణ సులభమవుతుందని పాలకోడేరు పిహెచ్‌సి వైద్యుడు రంగమ్మనాయుడు తెలిపారు. పిహెచ్‌సి ఆధ్వర్యంలో విస్సాకోడేరులో కుష్టు నిర్ధారణపై ఆరోగ్య సిబ్బంది గురువారం ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది శ్రీనివాస్, నాగమణమ్మ, లలిత, గోపాలకృష్ణ, హేమలత, భవాని పాల్గొన్నారు.

ప్రపంచ ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

తాడేపల్లిగూడెం: ప్రపంచ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇఒఎస్‌ఎ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. స్థానిక ఎంవిఆర్ గ్రాండ్ హోటల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మారం ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు నియామక పత్రాన్ని మారం వెంకటేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ 20 జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేశామని త్వరలో మిగిలిన జిల్లాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్ టంగుటూరి రామకృష్ణ (మద్రాస్), ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మారం వెంకటేశ్వరరావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు కోనా శ్రీనివాసరావు వెల్లడించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా, రాష్ట్ర కమిటీల బాధ్యతల స్వీకరణ మహోత్సవం త్వరలో రాజమండ్రిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆర్యవైశ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వివికె వెంకటేశ్వరరావును, రాష్ట్ర కోశాధికారిగా ఉమామహేశ్వరరావు (గుంటూరు) నియమించినట్లు కోనా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్య సంఘం రాష్ట్ర నాయకులు గమిని సుబ్బారావు, వబిలిశెట్టి నటరాజు, కాశయ్య, శ్రీనివాసరావు, ప్రకాష్, పులవర్తి పవన్, రాజేంద్రప్రసాద్, మండవల్లి పాపారావు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - పోడూరు

జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ఆచంటలో నేటి నుంచి ప్రారంభమవుతుందన్నారు. వాలంటీర్లు అందరూ ఇంటింటికీ తిరిగి లబ్ధిదారుల డేటాను ఇప్పటికే సేకరించారన్నారు. కౌలు రైతులు ఎక్కువగా ఉండడం వల్ల అర్హులైన లబ్ధిదారులకు సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేస్తారని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో గడపగడపకూ వైసిపి ద్వారా 64 సచివాలయాలు సందర్శించామని తెలిపారు.

పెనుమంట్ర: 'జగనన్న సురక్ష'లో అందరూ భాగస్వాములు కావాలని పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక తెలిపారు. శుక్రవారం సచివాలయంలో జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ వాలంటీర్లంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కావాల్సిన పథకాలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ ఆధార్ లింక్, అడ్రస్ మార్పు వంటి సేవలు ఉచితంగా పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, వ్యవసాయ సలహా మండలి మండల కమిటీ ఛైర్మన్ కొవ్వూరి రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి (చిన్న రెడ్డి), ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోడూరు: జిన్నూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష సర్వేను ఎంపిడిఒ డి.సుహాసిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహణకు కొద్ది రోజుల ముందు వాలంటీర్లు ఇంటింటికీ పర్యటించి ప్రజల నుంచి వివరాలు సేకరిస్తారన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులై పథకాలు అందని వారు వాలంటీర్లకు తెలిపితే యాప్‌లో నమోదు చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. రేషన్ కార్డులు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువపత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ వంటివి పొందాల్సిన వారికి ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వి.రాంబాబు, విఆర్‌ఒ బుజ్జి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

2న రాష్ట్ర లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ సంఘం సమావేశం

పెనుమాక రామ్మోహనరావు

ప్రజాశక్తి - పాలకొల్లు

గుంటూరు జిల్లా నరసరావుపేటలో జులై 2న రాష్ట్ర లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సమన్వయకర్త పెనుమాక రామ్మోహనరావు తెలిపారు. ఎల్‌టిపి సభ్యులు తప్పక పాల్గొనాలని, సభ్యుల వృత్తిపరమైన సమస్యలు సమావేశంలో చర్చించాలని, ఇటీవల జక్కరంలో జిల్లా అధ్యక్షులు వాసు అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్ణయించినట్లు చెప్పారు. 2న జరిగే సమావేశానికి జిల్లాలోని ఎల్‌టిపిలు, లైసెన్స్‌డ్ ఇంజినీర్లు, ఇటీవల ఏర్పడిన ఏలూరు జిల్లా సభ్యులు ఉదయం 9 గంటలకు నర్సారావుపేటలోని వివిఆర్ గ్రాండ్ హెరిటల్ హాల్లో పాల్గొనాలని కోరారు. సమావేశానికి వెల్ఫేర్ అసోసియేషన్, ఎల్‌టిపిల రాష్ట్ర అధ్యక్షుడు చేపూరు శ్రీనివాసకుమార్, ఛైర్మన్ పేర్ల మురళీకృష్ణ, సెక్రటరీ కమ్ముల విజయరామకృష్ణ, ట్రెజరర్ దేవేంద్రనాథ్ పాల్గొంటారని చెప్పారు. విశిష్ట అతిథులుగా పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, పట్టణ, గ్రామీణాభివృద్ధి శాఖ సంచాలకులు ఆర్‌జె విద్యుల్లత హాజరవుతారన్నారు. సమావేశంలో వివిధ సమస్యలపై చర్చిస్తారని తెలిపారు.

కలవపూడి సొసైటీకి ఉత్తమ సేవా అవార్డు

దుర్గా ప్రసాదరాజుకు మెమెంటో అందిస్తున్న డిసిసిబి ఛైర్మన్ పివిఎల్

ప్రజాశక్తి - కాళ్ల

జిల్లాలోని సహకార సంఘాల్లో కలవపూడి సొసైటీకి ఉత్తమ సేవా అవార్డు రావడం ఆనందంగా ఉందని సొసైటీ ఛైర్మన్ పెన్మెత్స దుర్గా ప్రసాదరాజు తెలిపారు. పెదఅమిరంలో వైసిపి క్యాంపు కార్యాలయంలో కలవపూడి సొసైటీకి జిల్లాస్థాయి ఉత్తమ సేవా సహకార సంఘంగా ప్రథమ అవార్డును డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాదరాజు మాట్లాడుతూ సొసైటీలో 2,545 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. షేర్ ధనం రూ.44 లక్షల 50 వేలు, 2022-23లో సంఘం సభ్యులకు, రైతులకు, వివిధ రకాల రుణాలు రూ. 6 కోట్ల 44 లక్షల రుణాలు అందించామన్నారు. సంఘ పరిధిలో ఉన్న ప్రాతళ్లమెరక, పల్లిపాలెం, ఎస్‌సి బోస్‌కాలనీ, మాలవాని తిప్ప, ఇసుకలంక, కలవపూడి, గోగుతిప్ప, మోడీ పరిధిలోని రైతులకు, ప్రజలకు రుణాలు సొసైటీ అందిస్తోందన్నారు. 2022-2023 సొసైటీలో డిపాజిట్లు, రుణాల పెంపుదల, ఇచ్చిన రుణాలు నూరుశాతం వసూళ్లు, సొసైటీ పనితీరు, సొసైటీ ప్రగతిని పరిశీలించి జిల్లాలోనే ఉత్తమ సహకార సంఘ అవార్డులో మొదటి స్థానం సాధించామన్నారు. 2022 - 2023 గాను రైతుల నుంచి రూ.6.44 కోట్ల రూపాయలు వసూలు చేశామన్నారు. 2022-23 సంవత్సరానికి ఆడిట్ రిపోర్ట్ పూర్తి చేయడం జిల్లాలోని మొదటి సంఘంగా ఉందన్నారు. 38 లక్షల నికర లాభం రావడం జరిగిందన్నారు. అవార్డు రావడానికి సహకరించిన డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, సహకార అధికారులకు, డిసిసిబి అధికారులకు, త్రిసభ్య కమిటీ సభ్యులకు, సంఘ సభ్యులకు, డిపాజిట్ దారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాతృభాషలో వాదించడం పట్ల హర్షం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తెలంగాణ హైకోర్టులో ఒక కేసుకు సంబంధించి తెలుగులో వాదించడం పట్ల తెలుగు భాషాభిమాని చెరుకువాడ రంగసాయి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి నుంచీ తెలుగు రాష్ట్రాల్లో అన్నీ తెలుగు భాషలోనే నడపాలని పేర్కొన్నారు.

శ్మశానవాటికలో షెడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వీరవాసరం

పరస్పర సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని తెలిపారు. శుక్రవారం తోలేరు హిందూ శ్మశానవాటికలో మండల పరిషత్ ఆర్థిక సంఘం నిధులు రూ.ఐదు లక్షలతో అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు అవసరమైన షెడ్డు పనులను ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ హిందూ శ్మశానాల్లో మౌలిక వసతుల లేమితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వేండ్ర లీలా వెంకటకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహాకవి రాయప్రోలు వర్ధంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మహాకవి రాయప్రోలు సుబ్బారావు వర్ధంతిని స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా సర్వోదయ మండలి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆనాటి మహాకవుల కలం నుంచి జాలు వారిన సాహిత్య గుళికలు సమాజంలో స్ఫూర్తినిచ్చాయన్నారు. రాయప్రోలు రచనలతో ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించారన్నారు. జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, కళరంజని నాటక పరిషత్ అధ్యక్షులు జావ్వాధి శ్రీనివాస్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, గంటా సుందర కుమార్, రాజశేఖర్ రాయప్రోలుకు నివాళులర్పించారు.

సీసీ రహదారి పనులు వేగవంతం

ప్రజాశక్తి - పోడూరు

పోడూరు గ్రామంలో వెలగలమ్మ చెరువు, పెదపేట, కొత్తపేట ప్రాంతాల్లో సిసి రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ఆయా పనులను శుక్రవారం గ్రామ సర్పంచి శెట్టి బత్తుల సువర్ణ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మట్టి రోడ్లతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని స్థానికలు ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు దృష్టికి తీసుకురావడంతో ఆయన కృషితో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయన్నారు. సిసి రహదారుల పనులు నాణ్యతతో పటిష్టంగా నిర్మిస్తున్నామన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో సిసి రహదారుల నిర్మాణ పనుల ప్రారంభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వట్లూరులోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 32 మంది యువకులు రక్తదానం చేసినట్లు జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఇటిఐ డైరెక్టర్ వై.భాను ప్రవీణ్ మాట్లాడుతూ ఎసి మెకానిజంలోని యువకులకు శిక్షణ ఇస్తున్నామని, 101 సార్లు రక్తదానం చేసిన బావిశెట్టి చిరంజీవి రావును ఆదర్శంగా తీసుకుని యువకులు రక్తదానం చేశారన్నారు. చిరంజీవి రావు మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఇతరుల ప్రాణాల్ని కాపాడడమే కాకుండా, మనమూ ఆరోగ్యవంతంగా ఉండవచ్చన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎడి ఎం.భూషణం, రెడ్ క్రాస్ పిఆర్‌ఒ కెవి రమణ, ఎన్ విజయ, సిహెచ్ శైల కుమారి పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌లను తనిఖీ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో లైసెన్స్ లేని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్‌లను తనిఖీ చేయాలని కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. అధికారుల సమీక్షా సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పలుచోట్ల సరైన నాణ్యతా ప్రమాణాలు లేకుండా, ఆహార కల్తీ నిరోధక శాఖ అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. అటువంటి వాటర్ ప్లాంట్‌లను గుర్తించి, యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. దీనికోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏసుదాసు, ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల్ కిషోర్, పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ట్రాన్స్‌కో ఎస్ఇ సాల్మన్‌రాజు, ఉప రవాణా శాఖాధికారి శ్రీహరి, రహదారులు భవనాల శాఖ ఎస్ఇ జాన్‌మోషే, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, పరిశ్రమల శాఖ ఎడి సుమధురవాణి, జిల్లా అగ్నిమాపకాధికారి సిహెచ్.రత్నబాబు పాల్గొన్నారు.



రైల్వే అధికారితో చర్చలు

సిఎం దృష్టికి పాలకొల్లు రైల్వేగేటు సమస్య

ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్

పాలకొల్లు:పాలకొల్లు పట్టణంలోని రైల్వేగేటు మూసివేయకుండా సమస్యను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ చెప్పారు. ఆయన నేతృత్వంలో ఛాంబర్ బృందం శుక్రవారం కలెక్టర్ ప్రశాంతి, భీమవరం రైల్వే ఎడిఇ ఆంజనేయులును కలిశారు. అయితే రైల్వే అధికారులు ఆర్ఒబి నిర్మాణానికి అయిన ఖర్చు రూ.14 కోట్లు డిమాండ్ చేస్తున్నారని కలెక్టర్ చెప్పారు. ఈ సొమ్ము రైల్వే శాఖకు ఇస్తే గేటు మూసివేత నిలుపుదల చేస్తామని రైల్వే ఎడిఇ బృందం సభ్యులకు చెప్పారు. దీంతో ఈ సమస్యను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ బృందంలో డిఆర్‌యుసిసి సభ్యులు జక్కంపూడి కుమార్, చాంబర్ అధ్యక్షులు కారుమూరి నర్సింహారావు, గుణ్ణం నాగబాబు,యడ్ల తాతాజీ,అడబాల వెంకట రమణ,చందక సత్తిబాబు,చిలువూరి దత్తాత్రేయ వర్మ,దేవరపు లక్ష్మీ నారాయణ,రేపాక ప్రవీణ్, మామిడి బాబు తదితరులు ఉన్నారు.

గోదావరి జిల్లాల్లో వైసిపి జెండా ఎగరనీయరాదు

వచ్చే నెలలో రాజమండ్రి వస్తా.. సమస్యలు చర్చించుకుందాం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - భీమవరం

రాబోయే ఎన్నికల నేపథ్యంలో జనసేన బలోపేతానికి మరింత కృషి చేయాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. భీమవరంలో కాకినాడకు చెందిన తోట సుదీర్‌తోపాటు ఆ నియోజకవర్గానికి చెందిన 150 మంది పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా తోట సుధీర్‌కు కండువా కప్పి పవన్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈసారి కాకినాడలో జనసేన జెండా ఎగరేయాలన్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో వైసిపి జెండా ఎగరనీయకూడదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని చెప్పారు. రెండు చోట్ల పోటీచేసి ఓడిపోయినప్పుడు ఎంతో మనోవేదనకు గురయ్యానన్నారు. జులై 5, 6 తేదీల్లో రాజమండ్రి వస్తానని, జనసేన కార్యాలయంలో కూర్చుని సమస్యలపై చర్చిస్తానని చెప్పారు. సమావేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్, తూర్పుగోదావరి జిల్లా ముఖ్య నేతలు దుర్గేష్, శశిరయ్య, నానాజీ, అశోక్, రాజబాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్